జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 06, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## మేము ఎన్డీయేతోనే
# ఉన్నాం, ఉంటాం..

- మేం పాలకులం కాదు...సేవకులం
- పాలకుడు ఎలా ఉండకూడదో దేశంలో జగన్ పాలన ఒక కేస్ స్టడీ
- ప్రజలు గెలవాలి.....రాష్ట్రం నిలవాలి అనే మా పిలుపునందుకుని ప్రజలు అనూహ్య మద్దతిచ్చారు
- పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన కూలీలు..... ఎన్ఆర్ఐల తరలివచ్చి ఓట్లు వేశారు
- ప్రజలు మాకు ఇచ్చింది అధికారం మాత్రమే కాదు...ఒక ఉన్నతమైన బాధ్యత అనేది మా విధానం
- జగన్ అహంకారం, అవినీతి, విధ్వంసంతో దెబ్బతినని వర్గం లేదు...వ్యవస్థ లేదు
- ప్రజలు 5 ఏళ్లు స్వేచ్ఛను, బతకడంపై ఆశను కోల్పోయారు...అరాచకాన్ని చూశారు
- కూటమి కార్యకర్తలు, నాయకుల సమిష్టి కృషి వల్లే ఈ ఫలితాలు
- కూటమికి చారిత్రాత్మక విజయాన్ని అందించిన ప్రజలకు శిరసువంచి నమస్కరిస్తున్నా
- ఎన్నికల ఫలితాలపై ప్రజలకు, భాగస్వామ్య పక్షాలకు, మీడియాకు ధన్యవాదాలు
- టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి :** సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ– జనసేన–బీజేపీ కూటమికి ఘన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు శిరసువంచి నమస్కరిస్తున్నానని టీడీపీ అధినేత నారా చంద్రబాబు అన్నారు. ప్రజలు గెలవాలి...

మిగతా.. 2లో



# నాయుడుగారొచ్చారు!

ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో తెలిసినోడే గొప్పోడు. అన్నీ తెలిసిన వాడు అణకువగానే ఉండి అనుకున్న కార్యం సాధిస్తాడు. ఇది చరిత్ర రుజువు చేసిన నీతి. రాజకీయాల్లోనూ అంతే. అలా ఒకడుగు ముందుకు వేయబట్టే అటు మోదీ, ఇటు రాహుల్ ఈ ఎన్నికల్లో మెరిశారు. కానీ అంతకంటే ముందు ఒక నాయకుడు.. ఒక నాయుడు ఆ పనిచేసి, దర్జాగా ఢిల్లీలో కాలుబెట్టారు. ఆ నాయకుడే మన నాయుడు!

- చంద్రబాబుకు ఢిల్లీలో రెడ్‌కార్పెట్
- మోదీ పక్కనే బాబుకు సీటు
- బాబును కలిసేందుకు పోటీ పడ్డ బీజేపీ ప్రముఖులు
- మేళతాళాలతో ఘన స్వాగతం
- స్పీకర్ సహా మంత్రిపదవులిచ్చే అవకాశం
- మళ్లీ ఢిల్లీలో చక్రం తిప్పనున్న చంద్రబాబునాయుడు


(మార్తి సుబ్రహ్మణ్యం)

కాలగమనంలో బండ్లు ఓడలు.. ఓడలు బండ్లవుతుంటాయి. ప్రధానంగా రాజకీయాల్లో ఇవి ఇంకా విచిత్రంగా ఉంటాయి. మొన్నటివరకూ కత్తులు దూసుకున్న వారే, హటాత్తుగా ఒకే ఒరలో ఒదిగిపోతారు. భుజం భుజం రాసుకున్న మిత్రులే శత్రువులయిపోతారు. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు–శాశ్వత శత్రువులు ఉండరన్నది చరిత్ర చెప్పిన సత్యం. అది ఇప్పటివరకూ అమలవుతున్న రాజకీయ సూత్రమే. సరిగ్గా ఇప్పుడూ అదే జరిగింది. గత ఎన్నికల ముందు వరకూ, ఎన్డీయేలో చేరేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు చేయని ప్రయత్నం లేదు.

కానీ కమల దళానికి దత్తపుత్రుడు జగన్‌పై మమకారం. టీడీపీతో వ్యవహారం కష్టం. అదే దత్తపుత్రుడైతే కేసుల భయంతో కిమ్మనకుండా పడి ఉంటారు. అదీ అసలు రహస్యం. పైగా ఏపీలో

మిగతా.. 2లో

## రేపు మరోసారి ఎన్డీఏ సమావేశం
### చంద్రబాబు, పవన్ హాజరయ్యే అవకాశం



**ఢిల్లీ,మహానాడు:** ఈనెల 7వ తేదీన శుక్రవారం మరోసారి ఎన్డీఏ సమావేశం జరగనుంది. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ మరోసారి వెళ్లనున్నారు. బీజేపీ పార్లమెంటరీ భేటీ తర్వాత ఎన్డీఏ సమావేశం జరగనుంది. ఎన్డీఏ భేటీకి కూటమి ఎంపీలు అందరూ హాజరుకానున్నారు. ఆ రోజే రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని కోరనున్నారు. ఈనెల 9న ప్రధాని మోదీ ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది.

# మోదీ పేరు ఏకగ్రీవం

- ఎన్డీయే నేతగా మోదీ పేరుకు మద్దతు
- మద్దతు లేఖలు ఇచ్చిన చంద్రబాబు, నితీష్
- రాష్ట్రపతిని కలుసుకోనున్న ఎన్డీయే నేతలు
- 8న ప్రమాణ స్వీకారం



**న్యూఢిల్లీ:** కేంద్రంలో బీజేపీ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్డీయే కూటమి ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. ఎన్డీయే నేతగా నరేంద్ర మోదీ పేరుకు మద్దతు ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు, అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాసంలో సుమారు గంటన్నర సేపు జరిగిన ఎన్డీయే కీలక సమావేశంలో ఈ నిర్ణయిం తీసుకున్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు లేఖలను కూటమి కీలక భాగస్వాములుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జేడీయూ నేత నితీష్ కుమార్ అందజేశారు.

మిగతా.. 2లో





- సీఎస్‌కు పెద్దగా స్పందించని బాబు?
- వివరణ ఇవ్వబోయే ప్రయత్నం చేసిన సీఎస్?
- సెలవుపై సీఐడీ చీఫ్ సంజయ్
- సెలవుపై వెళ్లేందుకు మరికొందరు?

## బాబును కలిసిన సీఎస్, డీజీపీ

**మంగళగిరి,మహానాడు:** ఏపీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రబాబునాయుడును ప్రభుత్వ ముఖ్యులు కలుస్తున్నారు. సీఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ హరీష్ గుప్తా బాబును ఆయన నివాసంలో

మిగతా.. 2లో



# వీరి సం'గతే'మిటి?

- 'జగన్ భక్త ఐపిఎస్'లపై బాబు దృష్టి
- జాబితా ఇచ్చిన టీడీపీ సీనియర్ల బృందం
- జాబితాలో రాజేంద్రనాథ్‌రెడ్డి, పీఎస్సార్, రఘురామిరెడ్డి, సునీల్, సంజయ్, విజయారావు, విశాల్‌గున్నీ, వర్మ, పాలరాజు?
- జాషువా, రవిశంకర్‌రెడ్డి, విషాంత్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి కూడా?
- వీరిలో కొందరిని సర్వీసు నుంచి రిమూవ్ చేసే యోచన
- ఎన్నికల తర్వాత కూడా బాబుకు లుక్ అవుట్ నోటీసు ఇచ్చిన రఘురామిరెడ్డి
- దానితో బాబు దంపతులను ఆపేసిన ఎయిర్‌పోర్ట్ అధికారులు
- డీజీపీకి ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేసిన చంద్రబాబు
- దానితో రఘురామిరెడ్డికి ఫోన్ చేసి ఫైరయిన డీజీపీ గుప్తా?
- అర్ధరాత్రి ఎయిర్‌పోర్టు అధికారులతో మాట్లాడిన రఘురామిరెడ్డి?
- మరుసటిరోజు లుక్‌అవుట్ నోటీసు వాపసు తీసుకున్న వైనం
- లుక్ అవుట్ నోటీసులో తన ఫోన్ నెంబరే ఇచ్చిన రఘురామిరెడ్డి
- ఐపిఎస్‌ల వేధింపులపై రగిలిపోతున్న టీడీపీ సీనియర్లు
- వారికి ఎన్ఓసీలు ఇవ్వవద్దని ఆదేశాలు?
- వారిలో కొందరిపై విచారణకు రంగం సిద్ధం
- జెసి బ్రదర్స్‌పై దాడులు, రఘురామకృష్ణంరాజుపై వేధింపులు, తిరుపతిలో దొంగ ఓట్ల వ్యవహారంలో సంబంధం ఉన్న ఐపిఎస్‌లపై విచారణ?
- ఏపీపీఎస్సీ వ్యవహారంలో సవాంగ్‌పైనా విచారణకు అవకాశం?

7లో

# విపక్ష నేతగా పవన్?

- బాబు క్యాబినెట్‌కు జనసేన దూరం?
- తాను ఎమ్మెల్యేగానే జీతం తీసుకుంటానని వెల్లడి
- ఆ వ్యాఖ్యల వెనుక అంతరార్థం అదేనా?
- మిత్రపక్షంగానే విపక్ష పాత్రకు సిద్ధం?
- బయట ఉండి బలం పెంచుకునే వ్యూహం?
- జనసేన వర్గాల్లో హాట్ టాపిక్



జనసేన దళపతి పవన్ కల్యాణ్ వ్యూహం మార్చుకున్నారా? చంద్రబాబునాయుడు క్యాబినెట్‌లోకి అడుగుపెట్టకూడదని నిర్ణయించుకున్నారా? విపక్షనేతగా బయట ఉండి ప్రజల తరపున ప్రశ్నించాలనుకుంటున్నారా? తాను ఎమ్మెల్యే జీతం మాత్రమే తీసుకుంటానన్న పవన్ వ్యాఖ్యల వెనుక అసలు అంతరార్థం అదేనా?.. ఇదీ ఇప్పుడు జనసేన వర్గాల్లో హాట్‌టాపిక్.

2లో




## జనసేనకు శాశ్వతంగా 'గాజు గ్లాసు' గుర్తు

**మంగళగిరి,మహానాడు:** ఎన్నికల్లో అద్భుత విజయం సాధించిన జనసేనకు మరో గుడ్ న్యూస్. ఈ ఫలితాలతో 'గాజు గ్లాసు' గుర్తును ఆ పార్టీకి ఈసీ శాశ్వతంగా కేటాయించనుంది. పర్మినెంట్ గుర్తు రావాలంటే అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో 6% చొప్పున ఓట్లు రావాలి. కనీసం 2 ఎమ్మెల్యే, ఒక ఎంపి సీటు గెలవాలి. ఈ ఎన్నికల్లో జనసేన 21 ఎమ్మెల్యే, 2 ఎంపి స్థానాలు దక్కించుకోవడంతో సింబల్ టెన్షన్ తీరిపోయింది. త్వరలోనే ఈసీ అధికారికంగా ఆ పార్టీకి గ్లాస్ గుర్తు ఇవ్వనుంది.



## లోక్‌సభ రద్దు.. రాష్ట్రపతి ఉత్తర్వులు

**న్యూఢిల్లీ, మహానాడు:** లోక్‌సభను రద్దు చేస్తూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం నిర్ణయం తీసు కున్నారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేశారు. 17వ లోక్‌సభను రద్దు చేయాలని రాష్ట్రపతికి ప్రధాని మోడీ ఆధ్వర్యంలో జరిగిన కేబినెట్ సూచించింది. కేబినెట్ సలహాను రాష్ట్రపతి ఆమోదిస్తూ ఉత్తర్వులపై సంతకం చేశారు. దీంతో 17వ లోక్‌సభ రద్దైంది.



ఏపీ అసెంబ్లీ ముఖ చిత్రం ఇదీ

4లో



ప్రజలపై నెపాన్ని నెట్టడం సిగ్గుచేటు

5లో




'కమ్మ'టి విజయం

3లో

2

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 06, జూన్ 2024

# విపక్ష నేతగా పవన్?

(మార్తి సుబ్రహ్మణ్యం)

సార్వత్రిక ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్థానాలు.. 2 లోక్‌సభ స్థానాలకు రెండు ఎంపీ సీట్లతో వందశాతం ఓట్లు సాధించిన జనసేన చంద్రబాబునాయుడు మంత్రివర్గంలో చేరకూడదని నిర్ణయించుకున్నట్లు జనసేన వర్గాల చర్చల ద్వారా తెలుస్తోంది. నిజానికి పవన్‌కు ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు, మరో మూడు మంత్రి పదవులు ఇస్తారన్న ప్రచారం నిన్నటి వరకూ ఉధృతంగా సాగింది.

అయితే.. తాజాగా పవన్ కల్యాణ్ క్యాబినెట్‌లో చేరబోవడం లేదని, ప్రధాన ప్రతిపక్ష నేత పాత్ర పోషిస్తారన్న ప్రచారం జనసేనలో బలంగా వినిపిస్తోంది. 'నేను ఎమ్మెల్యేగా మాత్రమే జీతం తీసుకుంటా. అంచెలంచెలుగా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విలువైన అసెంబ్లీ బాధ్యతను ప్రజలు అప్పగించార'ని పవన్ తాజాగా చేసిన వ్యాఖ్య, ఈ అనుమానాలను బలపరుస్తోంది.

ఈ ఎన్నికల్లో 27 లక్షల 92 వేల 653 ఓట్లతో 8.49 శాతం సాధించి.. 21 అసెంబ్లీ స్థానాలకు 21 సీట్లు సాధించిన పవన్, ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించాలని భావించడం వెనుక కారణాలేమిటన్న చర్చ ఆ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. మంత్రివర్గంలో చేరితే ప్రభుత్వ లోపాలకు తాను కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందన్న ముందుచూపుతోనే, ఆయన ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చని జనసేన వర్గాలు చెబుతున్నాయి. పైగా ఎన్నికల ప్రచారంలో పవన్ అనేక హామీలిచ్చారని, ప్రభుత్వం ద్వారా వాటిని మీకు అందించేందుకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. తాను కూటమిలో చేరినప్పటికీ తప్పు జరిగే ప్రశ్నిస్తానని, ఆయన తొలి రోజుల్లోనే స్పష్టం చేయడాన్ని విస్మరించకూడదు. తాజాగా మెగా ఎస్సీ, నిరుద్యోగభృతి, సీపీఎస్‌కు ప్రత్యామ్నాయం కోసం పనిచేస్తానని కూడా మరోసారి ప్రకటించారు.

జగన్మోహన్‌రెడ్డి ఖాళీ చేసిన ఖజానాను పూడ్చటం సాహసంతో కూడుకున్నదని, అయితే చంద్రబాబు అనుభవంతో దానిని అధిగమించవచ్చని పవన్ భావిస్తున్నారు. ఈ క్రమంలో హామీలు నెరవేర్చడం ఆలస్యమయితే, ఆ ప్రభావం వ్యక్తిగతంగా తనపైన-రాజకీయంగా జనసేనపై పడే ప్రమాదం ఉందన్న ముందుచూపుతోనే.. తాను క్యాబినెట్‌లోకి రాకుండా, విపక్ష పాత్ర పోషించాలని భావిస్తున్నట్లు జనసేన వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అయితే పవన్ దీనిపై ఇంకా ఎటువంటి అధికార ప్రకటన చేయలేదు.



## నేను ఎమ్మెల్యేగా జీతం తీసుకుంటా

● పవన్ కళ్యాణ్

మంగళగిరి,మహానాడు: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన తాను ప్రజల కష్టం, రక్తం, స్వేధం నుంచి వచ్చే డబ్బును జీతం రూపంలో తీసుకుంటానన్నారు. అలా తీసుకున్నప్పుడల్లా బాధ్యత గుర్తుకు రావాలని తీసుకుంటానని వెల్లడించారు. జీతం ముఖ్యం కాదని, అంతకు మించి నా సొమ్మును ప్రజలకు ఖర్చు చేస్తానని అన్నారు. అంచెలంచెలుగా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు వీలువైన అసెంబ్లీ బాధ్యతను ప్రజలు అప్పగించారని తెలిపారు.

# మోదీ పేరు ఏకగ్రీవం

(మొదటిపేజీ తరువాయి..)

### రాష్ట్రపతిని కలుసుకున్న ఎన్డీయే ప్రతినిధుల బృందం

రాత్రి 7.30 గంటలకు ఎన్డీయే ప్రతినిధి బృందం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకున్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు అనుమ తించాల్సిందిగా రాష్ట్రపతిని ప్రతినిధి బృందం కోరింది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సంఖ్యా బలం తమకు ఉందంటూ భాగస్వామ్య పార్టీల మద్దతుతో కూడిన లేఖను అందచేసింది. మూడో సారి ప్రధాన మంత్రిగా మోదీ ఈ నెల 8న ప్రమాణ స్వీకారం చేసేందుకు నిర్ణయించినట్టు పార్టీ వర్గాల సమాచారం.

### 17వ లోక్‌సభ రద్దు

లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సొంతంగా 240 సీట్లు గెలుచుకున్నప్పటికీ మెజారిటీకి దూరంగా ఉండి పోయింది. అయితే, బీజేపీ సారథ్యం లోని ఎన్డీయే కూటమి 292 సీట్లు గెలుచు కోవడంతో, ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్క్ 272 ను అవలీలగా దాటింది. కాగా, 18వ లోక్‌సభ ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ, 17వ లోక్‌సభను రద్దు చేయాల్సిందిగా కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. అనంతరం ప్రభుత్వ రాజీనామాను ప్రధాన నరేంద్ర మోదీ స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేశారు. వెంటనే ఆమోదించిన రాష్ట్రపతి కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసేంత వరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని నరేంద్ర మోదీని కోరారు.

## ప్రభుత్వ సలహాదారు పదవికి సజ్జల రాజీనామా



అమరావతి: వైసీపీ అధికారం కోల్పోవడంతో సలహాదారులు రాజీనామా బాట పడుతున్నారు. ప్రభుత్వ సలహాదారు పదవికి సజ్జల రామ కృష్ణారెడ్డి రాజీనామా చేశారు. అంతేకాకుండా 20 మందికి పైగా సలహాదారులు తమ రాజీనామాలను సీఎస్‌కు పంపించారు.

### వైసీపీపై రూ.50 లక్షల బెట్టింగ్..

## యువకుడి బలి

పెద్దాపురం: నియోజకవర్గంలోని సామర్లకోటలో బెట్టింగ్‌కు యువకుడు బలి అయ్యాడు. బిక్కిన సురేష్ వైసీపీ గెలుపు ఖాయం అంటూ సుమారు 50 లక్షలపైనే బెట్టింగ్ వేసినట్లు తెలిసింది. పార్టీ ఓటమి చెందడంతో మరోవైపు బెట్టింగ్ వేసిన వ్యక్తులు నగదు ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సామర్లకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మేము ఎన్డీయేతోనే ఉన్నాం, ఉంటాం..

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్రం నిలవాలి అనే మా పిలుపునందుకు ప్రజలు అనూహ్య మద్దతిచ్చారన్నారు. కూటమి నేతలు, కార్యకర్తల సమిష్టి కృషి వల్లే ఈ విజయం దక్కిందని ఆయన అన్నారు. ప్రజలు ఇచ్చింది అధికారం మాత్రమే కాదని...ఇది ఒక ఉన్నతమైన బాధ్యత అని స్పష్టం చేశారు.

ఫలితాలు వెలువడిన అనంతరం మొదటి సారి ఉండ వల్లిలోని తన నివాసంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."నా సుదీర్ఘ రాజకీయ యాత్రలో వైసీపీ లాంటి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. అన్నిరంగాలు, ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటినీ జగన్ నిర్వీర్యం చేశారు. మా ధ్యేయం ఒక్కటే ప్రజలు గెలవాలి..రాష్ట్రం నిలబడాలి. ఎన్ని త్యాగాలైనా చేసైనా భవిష్యత్ తరాల కోసం ముందుకెళ్లాను కుని నిర్ణయించుకున్నాం.

నేను ఇప్పటికి 10 ఎన్నికలు చూశాను...ఎన్నో సమీక్షలు నిర్వహించి ఎన్నికలకు వెళ్లాం. భూమ్మీద ఎవరూ శాశ్వతం కాదు...దేశం, ప్రజాస్వామ్యం, పార్టీలు శాశ్వతం. పందా లేని పార్టీలు ఎన్నో కనుమరుగు అయ్యాయి. ఈ తీర్పుతో రాష్ట్రంలో అందిరికీ స్వాతంత్ర్య వచ్చింది అని చంద్రబాబు నాయుడు అన్నారు.

పొట్టకూటి కోసం పక్కరాష్ట్రాలకు వెళ్లిన వారూ వచ్చి ఓట్లేశారు.

ఇంతటి చారిత్రాత్మక ఎన్నికలు నా జీవితంలో చూడలేదు.. ఈ ఎన్నికల్లో ఎక్కడో విదేశాల్లో ఉండే వ్యక్తులు లక్షలు ఖర్చు పెట్టుకని వచ్చి మరీ ఓటు వేశారు. పక్క రాష్ట్రాలకు పొట్టకూటి కోసం వెళ్లిన వారు కూడా సొంత డబ్బులు పెట్టుకుని వచ్చి ఓట్లు వేశారు. ప్రజల నిబద్ధతను ఎలా అభినందించాలో, ఎలా వర్ణించాలో అర్థం కావడం లేదు. ఇప్పటి వరకు జరిగిన అన్ని ఎన్నికల కంటే టీడీపీ, ఏపీ చరిత్రలో ఈ విజయం సువర్ణాక్షరాలతో లిఖించదగ్గది.

టీడీపీ స్థాపించినప్పుడు జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి రాష్ట్రంలో 200 సీట్లు వచ్చాయి. 1994లో ప్రతిపక్షానికి కొన్ని చోట్ల డిపాజిట్ రాలేదు. వాటన్నింటినీ కూడా ఇప్పుడు అధికమించి నేడు ఈ విజయం చేకూరడానికి కారణం ప్రజలు అనుభవించిన బాధలు. ఐదేళ్లు ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారు. బతకడంపై ఆశలు కోల్పోయారు.

ఈ ఎన్నికల్లో కూటమికి 55.38 శాతం ఓట్లు వచ్చాయి. ఇందులో టీడీపీకి 45.60 శాతం, వైసీపీకి 39.37 శాతం ఓట్లు వచ్చాయి. ఎప్పుడూ లేనంతగా 95 వేల మెజారిటీ టీడీపీ అభ్యర్థులకు వచ్చింది. గతంలో కుప్పం, సిద్ధిపేట మెజారిటీల్లో పోటీ పడేవి. కానీ ఇప్పుడు గాజువాక, భీమిలి, మంగళగిరిలో 90 వేల మెజారిటీ దాటాయి.

### మా కార్యకర్తలు కంటినిండా నిద్రలేని పరిస్థితులు చూశారు.

అహంకారం, నియంతృత్వం, విచ్చలవిడితనంను ప్రజలు క్షమించరన్నదానికి ఈ ఫలితాలే నిదర్శనం. ప్రజలు చెప్పిన గుణపాఠం పాలకులకు కాదు.అవినీతి, అహంకారంతో ముందుకు వెళ్లే విధ్వంసకారులకు ఇదే జరగుతుంది.ప్రజలు ఇచ్చిన తీర్పును మనస్ఫూర్తిగా గౌరవిస్తున్నా. మా కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. కంటినిండా నిద్రలేని పరిస్థితులు చూశారు. మనిషిని హింసిస్తూ, ప్రాణంతో బతకాలంటే జై జగన్ అనమంటే జై తెలుగుదేశం, జై చంద్రబాబు అని నినదించిన చంద్రయ్య లాంటి వారి త్యాగాలు ఉన్నాయి. ఆ త్యాగాల ఫలితమే ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని కాపాడు కోగలిగాం.

మీడియా ఐదేళ్లు పడిన ఇబ్బందులు, కోర్టుల చుట్టూ తిప్పిన ఇబ్బందులు, సీఐడీ ఆఫీసులు చుట్టూ తిప్పిన ఘట నలు చూసుకుంటే సిగ్గుతో తలదించుకోవాల్సిన దుస్థితి. పవన్ కళ్యాణ్‌ను కూడా స్వేచ్ఛగా ఉండనివ్వలేదు. విశాఖ పర్య టనకు వెళ్తే నగర బహిష్కరణ చేయాలని చెప్పారు. కేసులు పెడితే ఎందుకు కేసు పెట్టావని అడిగితే సమాధానం చెప్పకుండా అరెస్టు చేసి తర్వాత వివరాలు చెప్తామని చెప్పారు.

### పాలకులం కాదు..సేవకులం అనే నినాదానికి శ్రీకారం చుడతాం

ప్రజలు మాకు ఇచ్చింది అధికారం అని అనుకోవడం లేదు...బాధ్యతగా తీసుకుంటున్నాం. పాలకులం కాదు.. సేవకులం అనే నినాదానికి శ్రీకారం చుడుతున్నాం. సూపర్-6, ప్రజాగళం మేనిఫెస్టో ప్రజల్లోకి బాగా వెళ్లాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్ కళ్యాణ్ ముందుకు వచ్చి కూటమికి బీజం వేసినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా.

బీజేపీ కూడా కూటమిలో భాగమైంది. మూడు పార్టీలు ఎక్కువ తక్కువ కాకుండా భేషజాలు లేకుండా పని చేశాయి. కేంద్ర నాయకత్వంతో కలిసి గట్టిగా పని చేశాం. 5 ఏళ్ల జగన్ పాలనలో 30 ఏళ్ల విధ్వంసం జరిగింది. అప్పులు ఎంత చేశారో తెలీదు. సహజ సంపదలైన ఇసుక, మైన్, గనులు అన్నింటినీ ఇష్టానుసారంగా దోచేశారు. బోరుబావులు ఇంకి పోతాయని తెలిసి కూడా పొలాల పక్కన ఇసుకను తవ్వేశారు.

ప్రాణభయంతో రైతులు మాట్లాడే పరిస్థితి లేకుండా పోయింది. గాడితప్పిన వ్యవస్థలను పునరుద్ధరిస్తాం. 1999 నుండి విద్యుత్ రంగంలో మార్పులు తీసుకొచ్చి నాణ్యమైన విద్యుత్ అందించాం. కానీ ఈ ప్రభుత్వంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. విద్యుత్ రంగంపై అప్పులు తెచ్చి వాటినీ దుర్వినియోగం చేశారు. విద్యుత్ శాఖను సంక్షోభంలోకి నెట్టారు.

### నేను చేసిన ప్రతిజ్ఞను ప్రజలు నిజం చేశారు

అసెంబ్లీలో నన్ను, నా కుటుంబ సభ్యులను అవమాని ంచారు. నా జీవితంలో ఎప్పుడూ అంతలా బాధపడలేదు. నాపై బాంబు దాడి జరిగినా వీరోచితంగా ఎదుర్కొన్నా తప్ప భయపడలేదు. కౌరవసభలో ఉండనని ఆ నాడు చెప్పాను... అది చెప్పడానికి కూడా కనీసం అసెంబ్లీలో నాకు మైకు ఇవ్వలేదు. గౌరవ సభగా మార్చిన తర్వాతే సభకు వస్తానని చెప్పాను.

నేను చేసిన ప్రతిజ్ఞను ప్రజలు నిజం చేశారు. ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు నేను ఎప్పుడూ కుంగిపోలేదు.గెలిచినప్పుడు ఎగిరిపడలేదు. ఓడిపోయినప్పుడు బాధ్యతగా ప్రతిపక్ష పాత్ర పోషించాం. గెలిపిచిప్పుడు ప్రజలకు మెరుగైన సేవలు అందించాము. మేము ఎప్పుడూ ప్రజల పక్షానే ఉన్నాం. నా మాటను, గౌరవాన్ని నిలబెట్టిన ప్రజల రుణం తీర్చుకుని ప్రజల ఆశల మేరకు పని చేస్తాం. నేడు ఓట్లు వేసిన ప్రజలు....రేపు కూడా సహకరించాలని కోరుతున్నా. ప్రజల సహకారం, భాగస్వామ్యంతో పాలన సాగిస్తాం.

### పాలకుడు ఎలా ఉండకూడదో దేశంలో జగన్ పాలన ఒక కేస్ స్టడీ

కూటమి విజయంపై భాగస్వామ్య పక్షాలకు శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలుపుతున్నా. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరిని మనస్ఫూర్తిగా అభి ఓ నందిస్తున్నా. ప్రధాని మోదీ, కేంద్ర నాయకత్వానికి ధన్య వాదాలు తెలుపుతున్నా. మూడు పార్టీలు తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి కార్యకర్త, నాయకుడు బ్రహ్మాండంగా పని చేశారు. మా విజయం మూడు పార్టీల కార్యకర్తల సమిష్టి కృషి.

పాలకుడు ఎలా ఉండకూడదో... ఎలాంటి వ్యక్తి రాజకీయాలకు అనర్హుడో జగన్ చరిత్ర ఒక కేస్ స్టడీ. పాల కులంటే ఎలా ఉండాలో చాలా మంది పని చేశారు. పాలకుడు ఎలా ఉండకూడదో చేసి చూపించాడు. ప్రజలు ఎన్నికల్లో చాలా సందర్భాల్లో చాలా మందిని ఓడించారు. కానీ జగన్ విషయంలో ఇక నువ్వు వద్దే వద్దు అని ప్రజలు బలమైన తీర్పును ఇచ్చారు. నేడు ఎన్ డి ఎ మీటింగ్ కోసం డిల్లీ వెళుతున్నాను.

మేము ఎన్డీయేతోనే ఉన్నాం, ఉంటాం.' అని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# బాబును కలిసిన సీఎస్, డీజీపీ

(మొదటిపేజీ తరువాయి..)

కలసి అభినం దించారు. ప్రమాణస్వీకార ఏర్పాట్లపై వారిద్దరూ ఆయనతో చర్చించారు.

కాగా సీఎస్ జవహర్‌రెడ్డి కలిసిన సందర్భంలో, బాబు ముభావంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన ఏదో చెప్పబోతున్న సంద ర్భంలో బాబు దానికి ప్రాధాన్యం ఇవ్వలేదని సమా చారం. కాగా చంద్రబాబునాయుడు విపక్ష నేతగా ఉండగా, ఆయన సహా టీడీపీ ప్రముఖులందరినీ కేసులు పెట్టి అరెస్టు చేయించిన సీఐడీ చీఫ్ సంజయ్, అకస్మాత్తుగా సెలవుపై విదేశాలకు వెళ్లడం చర్చనీయాంశ మయింది.


జగన్ హయాంలో ఆయన ఇచ్చిన ప్రోత్సాహంతో రెచ్చి పోయిన మరి కొందరు ఐపిఎస్‌లు కూడా ఇప్పుడు సెలవుపై విదే శాలకు వెళ్లే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# నాయుడుగారొచ్చారు!

(మొదటిపేజీ తరువాయి..)

సైకిల్ ఎక్కేందుకు ఇచ్చగిం చని కమలబృందం మోకాలడ్డు మరొకటి. అలాంటి పరిస్థితిలో బాబు జైలుకు వెళ్లిన పరిస్థితి. అయితేనేం.. పవన్ రాయబారం వల్ల మళ్లీ అంతా కలిశారు. నిలిచారు. గెలిచారు.

కొద్దినెలల క్రితం వరకూ ఏ 'నాయుడి'కయితే అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదో.. అదే నాయకుడిని ఇప్పుడు మోదీ, పక్కన కూర్చోబెట్టి గౌరవించారు. ఆయ నకు బ్రహ్మరథం పట్టిన వైచిత్రి. 'నెంబర్‌గేమ్ కాలంలో' అవసరార్థ రాజకీయాలు ఇలాగే ఉంటాయి మరి. దానికి కారణం మోదీకి చంద్రబాబుపై ప్రేమ కాదు. టీడీపీకి వచ్చిన 16 మంది ఎంపీల సంఖ్యాబలం. ఆ విషయం "ఫార్టీ ఇయర్స్ ఇండస్ట్రీ" చంద్రబాబుకూ తెలుసు. మీకు అర్థమవుతోందా?



ఢిల్లీలో 'కొత్తగా ఒక పాత దృశ్యం' ఆవిష్కృత మయింది. ఐదేళ్ల వరకూ ఢిల్లీలో కనిపించని టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు హటాత్తుగా మెరిశారు. ఎంతలా అంటే.. నాయుడి శకం మళ్లీ మొదలయిందన్నంతగా! బాబు మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతారనేంతగా!! ఎన్డీయే సమావేశానికి వెళ్లిన చంద్రబాబుకు ఢిల్లీలో రెడ్‌కార్పెట్ వేశారు. ఆయన బస చేసిన చోట మేళతాళాలు వినిపించాయి. ఇవన్నీ ఒక ఎత్త యితే.. ప్రధాని మోదీ ఆయనను తన పక్కనే కూర్చో బెట్టుకుని గౌరవించిన అపురూప దృశ్యం ఆవిష్కృత మయింది.

ఢిల్లీలో జరిగిన ఎన్డీయే భేటీకి జనసేనాధిపతి పవన్‌తో కలసి హాజరయిన చంద్రబాబు అవసరం, బీజేపీకి అనివార్యమయింది. నెంబర్‌గేమ్‌లో వెనుకబడిన బీజేపీకి చంద్రబాబు-నితీష్ తోడు అవసరమ[illegible] ఇద్దరూ ఎన్నికల్లో ఎన్డీయే భాగస్వాములే కాబట్టి ఆ భేటీకి వెళ్లారు. అయితే.. ఆ ఇద్దరినీ తమ వైపు మళ్లించుకోవాలని 'ఇండి కూటమి' ప్రయత్నాలు తీవ్రతరం చేసింది.

శరద్‌పవార్-డికె శివకుమార్ వంటి ట్రబుల్ షూటర్లను, రాయబారానికి రంగంలోకి దింపింది. ఈలోగా కాగల కార్యాన్ని చంద్రబాబునాయుడు అమరావతిలోనే కానిచ్చేశారు. ఢిల్లీకి వెళ్లే ముందు.. తాను ఎన్డీయేలోనే ఉన్నానని, ఉంటానని స్పష్టం చేసి, పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టేశారు.

ఆ ప్రకారంగా ఢిల్లీకి వెళ్లిన బాబుకు బీజేపీ నాయ కత్వం పెద్దపీట వేసింది. ఎన్డీయే అగ్రనేతలు, కేంద్ర మంత్రుల సమక్షంలో జరిగిన ఎన్డీయే భాగస్వామ్య భేటీలో ప్రధాని మోదీ టీడీపీ అధినేత నాయుడుని తన పక్కనే కూర్చోబెట్టి, అందరినీ ఆశ్చర్యపరిచారు. ఒకవైపు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, మరోవైపు చంద్రబాబును కూర్చోబెట్టుకోవడం ద్వారా, బాబు రాజకీయ ప్రాధాన్యం ఏమిటన్నది స్పష్టం చేశారు.

ఆ తర్వాత మోదీ కూడా బాబుతో ఏకాంతంగా చర్చించారు. కేంద్రమంత్రులు ఆయనతో మాట్లాడేందుకు పోటీపడ్డారు. ఒకప్పుడు అపాయింట్‌మెంటే ఇవ్వని మోదీ.. ఇప్పుడు పిలిచి పెద్దపీట వేయడం ప్రస్తావనార్హం. ఈ భేటీ త ర్వాత చంద్రబాబు ఎన్డీయేకు మద్దతు ప్రకటిస్తూ, రాష్ట్రపతికి లేఖ ఇచ్చారు.

ఇదిలాఉండగా కొత్తగా కొలువుదీరే కేంద్రప్రభుత్వంలో..టీడీపీ లోక్‌సభ స్పీకర్‌తోపాటు, రెండు నుంచి నాలుగు కేంద్రమంత్రి పదవులు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఇప్పుడు టీడీపీ డిమాండ్లను ఆమోదించడం బీజేపీకి అనివార్యం. అందుకే కీలకమైన స్పీకర్ పదవి తీసుకునేందుకే నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది. ఏపీ అభివృద్ధికి పనికివచ్చే మరో నాలుగు కీలక శాఖలు కూడా తీసుకోవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 06, జూన్ 2024



# ఈనాటి విజయం 'ఈనాడు'దే

(సతీష్ మొక్కపాటి)

రామోజీ, ఈనాడు... ఈ ఎన్నికల్లో అత్యంత ప్రభావం చూపిన శక్తుల్లో కీలకమైనవి. ఈ రెండింటి వెనుక మరో మూడక్షరాల వ్యక్తి, శక్తి ఉన్నారు. ఆయనే ఈనాడు ఎడిటర్, ఈనాడు జర్నలిజం స్కూలు ప్రిన్సిపల్ "ఎమ్మెన్నార్".

రామోజీరావు గారు, ఈనాడు ఎండీ కిరణ్ గారు, ఇతర పెద్దలు మూడున్నర దశాబ్దాలుగా ఆత్మీయంగా ఎమ్మెన్నార్ అని పిలుచుకునే "మానుకొండ నాగేశ్వరరావు". ఎడిటరైనా ఈనాడు సైన్యానికి ఆయన ప్రిన్సిపల్ గారే! అదే గురు భావనే.

వైసీపీ మీద సాగించిన చారిత్రాత్మక పోరులో రామోజీకి ఎమ్మెన్నారే మంత్రి, ఎమ్మెన్నారే సైన్యాధిపతి. సాక్షి రాసే అబద్ధాలు, అర్ధ సత్యాలు, వక్రీకరణలు, అభూత కల్పనలను ఎప్పటికప్పుడు కథనాలతో తిప్పికొడుతూ జగన్ శిబిరాన్ని ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ళు తాగించారాయన. జనాన్ని కదిలించే, ఆలోచింపచేసే కథనాలు రాయించడంలో వాటిని ప్రభావవంతంగా ప్రచురించడంలో ఆయన ఆలోచనలకు తిరుగులేదు. ఈ క్రమంలో ఆయన మీద ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని రకాల బెదిరింపులకు పాల్పడినా ఆయన వెరవలేదు.

క్షేత్ర స్థాయిలో పరిస్థితి ఎలా ఉంది? జనం మనోభావాలు ఎలా ఉన్నాయి, ప్రభుత్వంలో ఏం జరుగుతోంది, ప్రత్యర్థి శిబిరంలో ఏం జరుగుతోంది అన్నవి ఈనాడు శ్రేణుల ద్వారా, రాష్ట్రంలో ప్రతి జిల్లాలో, దేశ విదేశాల్లో ఉన్న తన స్నేహితులు, మూడు వేలకు పైగా ఉన్న జర్నలిస్టు శిష్యుల ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నారాయన. ఆ సమాచారానికి అనుగుణంగా వ్యూహరచన, శ్రేణుల్ని సమాయత్తం చేసి ఎప్పుడు, ఎలాంటి కథనాలు ఇవ్వాలి అన్నవి ప్లాన్ చేయడం, సమయానికి అవి వచ్చేలా చూసుకోవడం, వచ్చాక అక్షరం అక్షరం చదివి ప్రమాణాల ప్రకారం ఉండేలా చూడటం, సరైన టైంలో వాటిని ప్రచురించడంలో ఆయన కృషి నిరుపమానం.



ఉదయం పదింటికి మొదలుపెట్టి తెల్లవారు జామున 3 ఒక్కోసారి 4 వరకూ శ్రమించే పని రాక్షసుడాయన. బహుశా ఆయనలా పని చేసే ఎడిటర్ దేశంలో మరొకరు లేరంటే అతిశయోక్తి కాబోదు. ఎంత పని చేసినా అలసట ఎరగని ముఖం, చెరగని చిరునవ్వు ఆయన సొంతం... సమున్నత వ్యక్తిత్వం ఆయన బలం.

అరాచక అధికార పార్టీని చిత్తు చిత్తుగా ఓడించి ఇంటి పంపడంలో మీ పాత్రను అనితరసాధ్యంగా నిర్వర్తించి జన్మభూమి రుణం తీర్చుకున్నారు ఎమ్మెన్నార్ గారూ. మీకే ఆంధ్ర ప్రజలందరం రుణ పడి ఉన్నాం..




# ఇది ప్రజా విజయం

- **అధిక మెజార్టీతో నగరంలో చరిత్ర సృష్టించాం**
- **నన్ను, నా సతీమణి భవానీ, తండ్రి అప్పారావును చాలా ఇబ్బంది పెట్టారు**
- **మమ్మల్ని వైకాపా వారు ఎన్నో ప్రలోభాలకు గురి చేశారు**
- **ప్రాణం ఉన్నంత వరకూ టీడీపీలోనే ఉంటాం**
- **నగరాభివృద్ధికి తాము ప్రకటించిన మ్యానిఫెస్టోకు కట్టుబడి ఉన్నాం**
- **కార్యాచరణ కూడా చేపట్టాం**
- **మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

రాజమహేంద్రవరం:

తమ గెలుపు ప్రజా విజయమని, తమ విజయానంతటికీ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కృషి వల్లే సాధ్యమైందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు.

స్థానిక తిలక్ రోడ్డులోని ఎన్నికల క్యాంపు కార్యాలయంలో ఆయన జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, బీజేపీ నగర ఇన్‌ఛార్జ్ యెనుముల రంగబాబు అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.

రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గానికి సంబంధించి గతంలో ఎవరికీ రానంత మెజారిటీ తనకు వచ్చిందని, 70 వేలకు పై చిలుకు మెజారిటీ రావడం అనేది చిన్న విషయం కాదన్నారు. అదంతా తన ఘతన కాదని, టీడీపీ, జనసేన, బీజేపీ ఇలా అందరి సహకారంతో సాధ్యపడిరదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు మీడియా సమావేశాల్లో తనను చాలా విమర్శలకు గురి చేశారని, తనకు సీటు రాదన్నారు. సీటు వచ్చింది.

తర్వాత ఓడిపోతారని వ్యాఖ్యలు చేశారు. 70 వేలు మెజార్టీ వచ్చింది... ఇప్పుడు ఏం మాట్లాడతారు అని వైఎస్సార్‌సీపీ నాయకులు, పేటిఎం బ్యాచ్‌లను ఆదిరెడ్డి శ్రీనివాస్ నిలదీశారు. మేము చేసిన అభివృద్ధే మమ్మల్ని గెలుపిస్తుందన్నారు... మేము నిర్మించుకున్న వ్యవస్థలే మాకు విజయం చేకూరుస్తాయన్నారు... మరి ప్రజలు ఎందుకు తిరస్కరించారో ఆత్మ విమర్శ చేసుకోవాలని వైకాపా వారికి సూచించారు. హేళన చేసిన వైకాపా 11 సీట్లకే పరిమితమై ప్రతిపక్ష హెూదా కూడా దక్కని స్థితికి చేరుకుందన్నారు.

తన భార్య ఆదిరెడ్డి భవానీని అసెంబ్లీలో అవమానించారని గుర్తు చేశారు. తనను, తన భార్య భవానీని సుమారు 2 నెలల పాటు ప్రశాంతంగా నిద్రపోకుండా చేశారన్నారు. తనను, తన కన్న తండ్రిని చాలా ఇబ్బందులకు గురి చేశారని, చాలా ప్రలోభాలకు గురి చేశారని గుర్తు చేశారు. తమ కంఠంలో ప్రాణం ఉన్నంత వరకూ తాము తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతామన్నారు. వైకాపా వారు చాలా చిల్లర రాజకీయాలు చేశారన్నారు.

రాజమండ్రి సిటీ పరంగా కూటమి నుంచి అనేక హామీలు ఇచ్చామన్నారు. నగరాభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో స్పష్టమైన ప్రణాళికలు తమ వద్ద ఉన్నాయన్నారు. తాను విజయం సాధించిన వెంటనే 4వ తేదీ నుంచే కార్యచరణ చేపట్టడం జరిగిందన్నారు. నగరాభివృద్ధి పరంగా తాము ప్రకటించిన మ్యానిఫెస్టోను మరో మూడు నెలల్లో అమలు పరుస్తామన్నారు.

చెత్తపన్ను రద్దు చేసేందుకు, విద్యుత్ భారాలు తగ్గించేందుకు ప్రమాణ స్వీకారం అయిన వెంటనే ఒక మంచి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. కక్షలు, వేధింపులకు దిగే పార్టీలు, మనస్తత్వాలు తమవి కాదని, ఆ ఆలోచనలు కూడా తమకు లేవన్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్రానికి రాజధాని తీసుకురావడమన్నారు.

కేంద్రంలో టీడీపీ, జనసేన పార్టీలు కీలక పాత్ర పోషించనున్నాయన్నారు. రెండు పార్టీలు కూడా కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి రాష్ట్రాభివృద్ధికి కృషి చేయడమేనన్నారు. వైకాపా వారిలా అధికార దుర్వినియోగం చేయమని స్పష్టం చేశారు. పదవులు, అధికారం తమకు కొత్త కాదన్నారు. తమకు ఇలాంటి విజయాన్ని అందించిన ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు. ఇది ప్రజల విజయంగా ఆయన అభివర్ణించారు. గత ఐదేళ్లుగా అన్ని వ్యవస్థలను విధ్వంసం చేశారన్నారు. కనీసం బతికేందుకు కూడా వీలులేకుండా వైకాపా వారు చేశారని ఆయన ఆరోపించారు.

ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారన్న అన్నింటినీ సరిదిద్దుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ప్రజలు తమకు ఇచ్చిన అధికారాన్ని సేవగానే భావిస్తామన్నారు. అధికారంలోకి వచ్చామని ఆనంద పడబోమని, ఇది ఒక బాధ్యతగా గుర్తించి ఈ రాష్ట్రాన్ని గాడిన ఎలా పెట్టాలన్న దానిపై ఫోకస్ పెడతామన్నారు. తమ సూపర్ సిక్స్ హామీలకు ప్రజలు కనెక్ట్ అయ్యారన్నారు. ప్రజలు ఇంతటి విస్పష్టమైన తీర్పును గతంలో ఎన్నడూ ఇవ్వలేదని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఢిల్లీలో టోరంటో విమానానికి బాంబు బెదిరింపులు

ఢిల్లీ, మహానాడు:

తాజాగా ఢిల్లీ నుంచి టోరంటో వెళ్లే విమానానికి బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. ఎయిర్ కెనడాకు చెందిన విమానం మంగళవారం రాత్రి దేశ రాజధాని ఢిల్లీ నుంచి టరంటోకు బయల్దేరేందుకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో విమానంలో బాంబు అమర్చినట్లు ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ కార్యాలయానికి రాత్రి 10:50 గంటల సమయంలో ఈమెయిల్ వచ్చింది. దీంతో అధికారులు వెంటనే అప్రమత్తమై తనిఖీలు చేయగా బెదిరింపు బూటకమని తేలింది.




# 'కమ్మ'టి విజయం

(అన్వేష్)

మాజీ సీఎం జగన్ జమానాలో కమ్మ వర్గం లక్ష్యంగా ఆర్థిక-రాజకీయ-సామాజికపరమైన దాడులు జరిగాయి. అసలు అమరావతిని 'కమ్మ'రావతిగా మార్చిన వైసీపీ పైశాచకత్వం చెప్పాల్సిన పనిలేదు. తన పార్టీ ఎమ్మెల్యేలను పార్టీ మార్పించారన్న కక్షతో నాటి నిఘా దళపతి ఏబీ వెంకటేశ్వరరావుకు రిటైర్మెంట్ అయ్యే ముందురోజు వరకూ పోస్టింగ్ ఇవ్వలేదు. అదే కారణంతో కొంతకాలం పోస్టింగ్ ఇవ్వని ఐఏఎస్ అధికారి సతీష్‌చంద్రకు మాత్రం కొద్ది నెలల తర్వాత విచిత్రంగా పోస్టింగ్ ఇచ్చారు. కారణం ఏబీ వెంకటేశ్వరరావు కమ్మ కావడమే.

ఇక కమ్మకులానికి చెందిన కొడాలి నాని, వంశీ అండ్ అదర్స్‌తో టీడీపీని, వ్యక్తిగతంగా చంద్రబాబు నాయుడు కుటుంబంపై విమర్శల దాడులు చేయించారు. అంతగా ఆ సామాజిక వర్గం ధ్యేయంగా, అనేక రూపాల్లో దాడులు జరిగినప్పటికీ.. ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వివిధ పార్టీల నుంచి పోటీ చేసిన కమ్మ సామాజికవర్గ ప్రతినిధులంతా విజయం సాధించారు. వారి వివరాలేమిటో చూద్దాం.

- **పోటీచేసిన కమ్మ కులస్తులు-34**
- **గెలిచిన కమ్మ కులస్తులు-34**
- **గెలుపు శాతం-100%**

1.నారా చంద్రబాబు నాయుడు - కుప్పం
2.నారా లోకేష్ - మంగళగిరి
3.పరిటాల సునీత - రాప్తాడు
4.పయ్యావుల కేశవ్ - ఉరవకొండ
5.నందమూరి బాలకష్ణ - హిందూపూర్
6 దగ్గుపాటి ప్రసాద్ - అనంతపూర్
7.గాలి భాను ప్రకాష్ - నగరి
8.గురజాల జగన్మోహన్ - చిత్తూరు
9.గొట్టిపాటి రవికుమార్ - అద్దంకి
10.ఏలూరి సాంబశివరావు - పర్చూరు
11.గొట్టిపాటి లక్ష్మి - దర్శి




1 2

యరపతినేని శ్రీనివాసరావు - గురజాల
13. ఆంజనేయులు - వినుకొండ
14.ధూళిపాళ నరేంద్ర - పొన్నూరు
15.భాష్యం ప్రవీణ్ - పెదకూరపాడు
16.నాదెండ్ల మనోహర్ - తెనాలి
17.యార్లగడ్డ వెంకట్రావు - గన్నవరం
18.వసంత కృష్ణప్రసాద్ - మైలవరం
19 గద్దె రామ్మోహన్ - విజయవాడ తూర్పు
20. బోడే ప్రసాద్ - పెనమలూరు
21. చింతమనేని ప్రభాకర్ - దెందులూరు
22. అరిమిల్లి రాధాకృష్ణ - తణుకు
23. వేగుల్ల జోగేశ్వరావు - మండపేట
24. గోరంట్ల బుచ్చయ్య చౌదరి - రాజమండ్రి రూరల్
25. వెలగపూడి రామకృష్ణ - విశాఖ తూర్పు
26. పత్తిపాటి పుల్లారావు - చిలకలూరిపేట
27. కామినేని శ్రీనివాసరావు - కైకలూరు
28. వెనిగండ్ల రాము - గుడివాడ
29. పులివర్తి నాని - చంద్రగిరి
30. దామచర్ల జనార్ధన్ - ఒంగోలు
31. అమిలినేని సురేంద్రవాబు - కళ్యాణదుర్గం
32. ఇంటూరి నాగేశ్వరావు - కందుకూరు
33. కాకర్ల సురేష్ - ఉదయగిరి
34. సుజనా చౌదరి - విజయవాడ పశ్చిమ

# తొలిప్రేమ తర్వాత నేను చూసిన విజయం ఇదే

- **జీవితమంతా దెబ్బలు, తిట్లు తిన్నా**
- **పవన్ కళ్యాణ్**

మంగళగిరి,మహానాడు:

జనసేన 21 స్థానాల్లో పోటీ చేయగా అన్ని స్థానాల్లో విజయం సాధించింది. దాంతో అభిమానులు , సినీ సెలబ్రిటీలు ఆనందంలో తేలిపోతున్నారు. తమ అభిమాన హీరో ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలుపొందడంతో సంబరాలు చేసుకుంటున్నారు. సోషల్ మీడియా వేదికగా చాలా మంది పవన్ కు విషెస్ తెలుపుతున్నారు. మెగా ఫ్యామిలీతో పాటు తమిళ్ స్టార్ హీరో దళపతి విజయ్ కూడా పవన్ కు అభినందనలు తెలిపారు. చాలా మంది యంగ్ హీరోలు కూడా పవన్ పై ప్రేమను సోషల్ మీడియాలో వ్యక్తపరుస్తున్నారు.

ఇదిలా ఉంటే విజయం సాధించిన తర్వాత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. పవన్ మాట్లాడుతూ.. నాజీవితంలో ఇంతవరకు ఎలాంటి విజయం సాధించలేదు.. ఏం మాట్లాడాలో నాకే తెలియదు. ఒకేఒక్కసారి సినిమాల్లో ఉన్నప్పుడు తొలిప్రేమ అనే విజయాన్ని చూశాను.. ఆతర్వాత అంతగా విజయం చూడలేదు. ఆతర్వాత ఎవ్వరూ నేను విజయం సాధించాను అని కానీ.. డబ్బులు వచ్చాయని కానీ.. ఏఒక్క సినిమా విజయం చెప్పలేదు అని అన్నారు పవన్ కళ్యాణ్.

అలాగే " నా జీవితమంతా దెబ్బలు తింటాను, మాటలు



పడుతాను, తిట్టించుకున్నాను. నేను ఎంత ఎదిగానో నాకే తెలియదు. మీ గుండెల్లో ఈ రోజు నన్ను తీసుకొచ్చి 21 కి 21 స్థానాలు గెలిచే వరకు నాకే తెలియదు" అని అన్నారు పవన్. పవన్ కళ్యాణ్ ఈ ఎమోషనల్ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అభిమానులు ఈ వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు


# నిరంకుశత్వంపై నిశ్శబ్ద విప్లవం

ఆంధ్ర ప్రజలకు నేడు నవోదయం. అభివృద్ధికి పట్టం కట్టిన ఆంధ్రా ప్రజానీకమా మీకు వందనాలు. రౌడీ ఇజాన్ని, గూండాయిజాన్ని తిప్పికొట్టిన ఆంధ్రా మహిళలారా అందుకోండి మా జేజేలు. మాకు గంజాయి వద్దు ఉద్యోగమే ముద్దు అన్న యువ ఆంధ్రులారా, అందుకోండి మా దీవెనలు. ఉచితాలు వద్దు జీవనోపాధి చూపించమన్న శ్రామిక, కర్షక సోదరులారా, అందుకోండి మా విప్లవ వందనాలు. మా భూములు మీద మాకే హక్కుండాలని నినదించిన ఆంధ్రా రైతాంగ ఓటర్లకు మీకివే మా అభివందనాలు.

అభివృద్ధికి ఆటంకం కలిగించిన అరాచక శక్తులకు బుద్ధి చెప్పి, కుల దురహంకారంతో కుల విద్వేషాలను రెచ్చగొట్టే చర్యలను తిప్పికొట్టి, అసత్యాలతో - అర్ధ సత్యాలతో ప్రజలను ఏమార్చాలని చూసిన పాలకుల నడ్డివిరిచి, సత్యమేవ జయితే నానుడిని నిజం చేసినారు మన ఆంధ్రులు.

వర్తమాన , భవిష్య నాయకులకు ఆంధ్ర ప్రజల తీర్పు ఒక హెచ్చరిక. అన్ని వర్గాల జనుల ఆవేదన , ఆక్రందన , అసంతృప్తిని ఓట్ల రూపంలో ప్రకటించి, అడ్డమైన దోపిడీలు చేసి , అవి కప్పిపుచ్చు కునేందుకు అప్పులు చేసి , కొంత పప్పు బెల్లాలు పంచి మోసం చెయ్యాలని చూసిన పాలకులకు తగిన బుద్ధి చెప్పినారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కుతో అసుర సంహారం చేసి ఓటు విలువను చూపించిన ఆంధ్రులకు శత కోటి వందనములు.

పెల్లుబికిన ప్రజల ధర్మాగ్రహంలో మాడి మస్సయ్యింది బులుగు బాచ్. పైశాచిక ఆనందం పొందే పిశాచాల పీచమణచి , రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన వై.సి.పి పాలకులకు రాజకీయ సమాధి కట్టి , అన్యాయాన్ని ఎదిరించింది పల్నాటి పౌరుషం. అల్లూరి - పొట్టి శ్రీరాముల త్యాగాల ఈ ఆంధ్రావనిని చెరబట్టిన




పాలకులను మట్టికరిపించి , అన్యాయాన్ని ఎదిరించి పోరాడిన అంజిరెడ్డి తాత, పల్నాటి పులిబిడ్డ మంజుల, పల్నాటి పౌరుష ప్రతీక శేషగిరి రావు లాంటి అనేక మంది ప్రాణాలకు తెగించి పోరాడిన ఆంధ్రా ప్రజానీకమా అందుకోండి మా జేజేలు. పార్టీ కోసం , ప్రజల కోసం వై.కా.పా దమనకాండకు ప్రాణాలొడ్డిన కుటుంబాలకు వందనాలు. విధ్వంసక, వినాశక, విచ్ఛిన్న శక్తులను చీల్చి చెండాడిన ఆంధ్రా ప్రజలారా..అందుకోండి మా లక్షలాది వందనాలు.

- వి.ఎల్. ప్రసాద్

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 06, జూన్ 2024



# ఏపీ అసెంబ్లీ ముఖ చిత్రం ఇదీ

- **టీడీపీ 135 స్థానాలు**
- **జనసేన పార్టీ 21 స్థానాలు**
- **వైఎస్ఆర్‌సీపీ 11 చోట్ల గెలుపు**
- **బీజేపీ 8 స్థానాలు కైవసం**

**అమరావతి, మహానాడు:**

మే 13న ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ జరిగింది. వైసీపీ 175 సీట్లలో పోటీ చేయగా.. ఎన్డీయే కూటమిలోని తెలుగుదేశం పార్టీ 144, జనసేన 21, బీజేపీ 10 అసెంబ్లీ సీట్లలో పోటీ చేశాయి. మరో కూటమి 'ఇండియా'లో భాగంగా కాంగ్రెస్ పార్టీ 159 సీట్లు, సీపీఎం 8, సీపీఐ 8 సీట్లలో పోటీ చేశాయి. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 81.86 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల సంఘం వెల్లడించింది.

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాలు, 25 లోక్‌సభ నియోజక వర్గాలు ఉన్నాయి. సుమారు 4 కోట్ల 14 లక్షల మంది ఓటర్లు ఉండగా, 46 వేల 389 కేంద్రాల్లో పోలింగ్ జరిగింది. సుమారు 3,33,40,333 మంది ఓటు వేశారు. అంటే 80.66 శాతం ఓటింగ్ నమోదైంది. పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ కలిపితే పోలింగ్ 81.86 శాతానికి పెరిగింది.

## కొత్త ఎమ్మెల్యేల జాబితా

### శ్రీకాకుళం :

1. ఆమదాలవలస – కూన రవి కుమార్ (టీడీపీ)
2. ఎచ్చెర్ల – ఈశ్వరరావు.ఎన్ –(బీజేపీ)
3. ఇచ్ఛాపురం – బెందాలం అశోక్ (టీడీపీ)
4. నరసన్నపేట – బగ్గు రమణమూర్తి (టీడీపీ)
5. పాలకొండ – జయకృష్ణ నిమ్మక (జనసేన)
6. పలాస – గౌతు శిరీష (టీడీపీ)
7. పాతపట్నం – మామిడి గోవిందరావు –(టీడీపీ)
8. రాజాం – కొండ్రు మురళి మోహన్ (టీడీపీ)
9. శ్రీకాకుళం – గొండు శంకర్ (టీడీపీ)
10. టెక్కలి – కింజారపు అచ్చెన్నాయుడు (టీడీపీ)

### విజయనగరం :

1. బొబ్బిలి – ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు ఏ బేబీ నాయన(టీడీపీ)
2. చీపురుపల్లి – కిమిడి కళావెంకటరావు (టీడీపీ)
3. గజపతినగరం – కొండపల్లి శ్రీనివాస్ (టీడీపీ)
4. కురుపాం – తోయక జగదీశ్వరి (టీడీపీ)
5. నెల్లిమర్ల – లోకం నాగమాధవి(జనసేన పార్టీ)
6. పార్వతీపురం – బోనెల విజయచంద్ర (టీడీపీ)
7. సాలూరు – గుమ్మిడి సంధ్యారాణి (టీడీపీ)
8. శృంగవరపుకోట – కోళ్ల లలితకుమారి (టీడీపీ)
9. విజయనగరం – అదితి విజయలక్ష్మి గజపతి రాజు పూసపాటి (టీడీపీ)

### విశాఖపట్నం:

1. అనకాపల్లి – కొణతాల రామకృష్ణ (జనసేన)
2. అరకు – రేగం మత్యలింగం–(వైసీపీ)
3. భీమిలి – గంటా శ్రీనివాసరావు(టీడీపీ)
4. చోడవరం – కేఎస్ఎన్ఎస్ రాజు (టీడీపీ)
5. గాజువాక – పల్లా శ్రీనివాసరావు (టీడీపీ)
6. మాడుగుల – బండారు సత్యనారాయణ మూర్తి (టీడీపీ)
7. నర్సీపట్నం – అయ్యన్నపాత్రుడు చింతకాయల (టీడీపీ)
8. పాడేరు – మత్స్యరాస విశ్వేశ్వరరాజు –(వైసీపీ)
9. పాయకరావుపేట – వంగలపూడి అనిత (టీడీపీ)
10. పెందుర్తి – పంచకర్ల రమేశ్ బాబు (జనసేన)
11. విశాఖపట్నం తూర్పు – రామకృష్ణ బాబు వెలగపూడి (టీడీపీ)
12. విశాఖపట్నం ఉత్తరం – విష్ణు కుమార్ రాజు (బీజేపీ)
13. విశాఖపట్నం దక్షిణ – సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ (జనసేన)
14. విశాఖపట్నం పశ్చిమ – గణబాబు (టీడీపీ)
15. యలమంచిలి– సుందరపు విజయకుమార్ (జనసేన)

### తూర్పు గోదావరి :

1. అమలాపురం – అయితాబత్తుల ఆనందరావు (టీడీపీ)
2. అనపర్తి – నల్లమిల్లి రామకృష్ణారెడ్డి (బీజేపీ)
3. జగ్గంపేట – జ్యోతుల నెహ్రూ (టీడీపీ)
4. కాకినాడ సిటీ – వనమాడి వెంకటేశ్వరరావు (టీడీపీ)
5. కాకినాడ రూరల్ – పంతం నానాజీ (జనసేన)
6. కొత్తపేట – బండారు సత్యానందరావు (టీడీపీ)
7. మండపేట – జోగేశ్వర రావు (టీడీపీ)
8. ముమ్మిడివరం – దాట్ల సుబ్బరాజు (టీడీపీ)
9. పి.గన్నవరం – గిడ్డి సత్యనారాయణ (జనసేన)
10. పెద్దాపురం – చిన్న రాజప్ప నిమ్మకాయల (టీడీపీ)
11. పిఠాపురం – పవన్ కల్యాణ్ (జనసేన)
12. ప్రత్తిపాడు – వరుపుల సత్యప్రభ (టీడీపీ)
13. రాజమండ్రి సిటీ – ఆదిరెడ్డి శ్రీనివాస్
14. రాజమండ్రి రూరల్ – గోరంట్ల బుచ్చయ్య చౌదరి (టీడీపీ)
15. రాజానగరం – బత్తుల బలరామకృష్ణ (జనసేన)
16. రామచంద్రాపురం – వాసంశెట్టి సుభాష్ (టీడీపీ)
17. రంపచోడవరం – మిరియాల శిరీశ దేవి (టీడీపీ)
18. రాజోలు – దేవి వరప్రసాద్ (జనసేన)
19. తుని – దివ్య యనమాల (టీడీపీ)

### పశ్చిమ గోదావరి :

1. ఆచంట – పితాని సత్యనారాయణ (టీడీపీ)
2. భీమవరం – పులవర్తి ఆంజనేయులు(జనసేన)
3. చింతలపూడి – రోషన్ కుమార్ సొంగ (టీడీపీ)
4. దెందులూరు – చింతమనేని ప్రభాకర్ (టీడీపీ)
5. ఏలూరు – రాధాకృష్ణయ్య బడేటి (టీడీపీ)
6. గోపాలపురం – మద్దిపాటి వెంకటరాజు (టీడీపీ)
7. నిడదవోలు – కందుల దుర్గేశ్ (జనసేన)
8. కొవ్వూరు – ముప్పిడి వెంకటేశ్వరరావు (టీడీపీ)
9. నరసాపురం– బొమ్మిడి నారాయణ నాయకర్ (జనసేన)
10. పాలకొల్లు – నిమ్మల రామానాయుడు (టీడీపీ)
11. పోలవరం – చిర్రి బాలరాజు (జనసేన)
12. తాడేపల్లిగూడెం – బొలిశెట్టి శ్రీనివాస్ (జనసేన)
13. తణుకు – అరిమిల్లి రాధాకృష్ణ (టీడీపీ)
14. ఉండి – రఘురామ కృష్ణరాజు (టీడీపీ)
15. ఉంగుటూరు – ధర్మరాజు పత్సమట్ల (జనసేన)

### కృష్ణా :

1. అవనిగడ్డ– బుద్ధప్రసాద్ మండలి (జనసేన)
2. గన్నవరం – యార్లగడ్డ వెంకట రావు (టీడీపీ)
3. గుడివాడ – వెనిగండ్ల రాము (టీడీపీ)
4. జగ్గయ్యపేట – రాజగోపాల్ శ్రీరామ్ (తాతయ్య) టీడీపీ
5. కైకలూరు – కామినేని శ్రీనివాస్ (బీజేపీ)
6. మచిలీపట్నం – కొల్లు రవీంద్ర (టీడీపీ)
7. మైలవరం – వసంత వెటంకట కృష్ణప్రసాద్ (టీడీపీ)
8. నందిగామ– తంగిరాల సౌమ్య–(టీడీపీ)
9. నూజివీడు– కొలుసు పార్థసారథి(టీడీపీ)
10. పామర్రు – రాజా వర్ల కుమార్ (టీడీపీ)
11. పెడన– కాగిత కృష్ణ ప్రసాద్–(టీడీపీ)
12. పెనమలూరు – బోడె ప్రసాద్ (టీడీపీ)
13. తిరువూరు – కొలికపూడి శ్రీనివాస రావు (టీడీపీ)
14. విజయవాడ సెంట్రల్ – బోండా ఉమా మహేశ్వరరావు (టీడీపీ)
15. విజయవాడ తూర్పు – గద్దె రామ్మోహన్ (టీడీపీ)
16. విజయవాడ పశ్చిమ – యలమంచిలి సత్యనారాయణ చౌదరి –(బీజేపీ)

### గుంటూరు :

1. బాపట్ల – వేగేశ్న నరేంద్ర వర్మ రాజు–(టీడీపీ)
2. చిలకలూరిపేట– ప్రత్తిపాటి పుల్లారావు (టీడీపీ)
3. గుంటూరు తూర్పు – మొహమ్మద్ నజీర్ అహ్మద్ (టీడీపీ)
4. గుంటూరు పశ్చిమ– గల్లా మాధవి–(టీడీపీ)
5. గురజాల– యరపతినేని శ్రీనిసవాసరావు–(టీడీపీ)
6. మాచర్ల – జూలకంటి బ్రహ్మానంద రెడ్డి (టీడీపీ)
7. మంగళగిరి– నారా లోకేశ్–(టీడీపీ)
8. నరసరావుపేట– అరవింద బాబు చదలవాడ–(టీడీపీ)
9. పెదకూరపాడు– భాష్యం ప్రవీణ్–(టీడీపీ)
10. పొన్నూరు– ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (టీడీపీ)
11. ప్రత్తిపాడు – బి. రామాంజనేయులు (టీడీపీ)
12. రేపల్లె– అనగాని సత్య ప్రసాద్ – (టీడీపీ)
13. సత్తెనపల్లి– కన్నా లక్ష్మీనారాయణ–(టీడీపీ)
14. తాడికొండ – తెనాలి శ్రవణ్ కుమార్ (టీడీపీ)
15. తెనాలి – నాదెండ్ల మనోహర్ (జనసేన)
16. వేమూరు– ఆనంద బాబు నక్కా–(టీడీపీ)
17. వినుకొండ– గొనుగుంట్ల వెంకట శివ సీతారామ ఆంజనేయులు –(టీడీపీ)

### ప్రకాశం :

1. అద్దంకి– గొట్టిపాటి రవికుమార్ – (టీడీపీ)
2. చీరాల– మద్దులూరి మాలకొండయ్య – (టీడీపీ)
3. దర్శి – బీ.శివ ప్రసాద్ రెడ్డి (వైసీపీ)
4. గిద్దలూరు – ఎం. అశోక్ రెడ్డి (టీడీపీ)
5. కందుకూరు– ఇంటూరి నాగేశ్వరరావు –(టీడీపీ)
6. కనిగిరి– డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ముక్కు –(టీడీపీ)
7. కొండపి– డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి – (టీడీపీ)
8. మార్కాపురం – కందుల నారాయణ రెడ్డి (టీడీపీ)
9. ఒంగోలు– దామచర్ల జనార్దనరావు – (టీడీపీ)
10. పర్చూరు– ఏలూరి సాంబశివరావు–(టీడీపీ)
11. సంతనూతలపాడు – విజయ్ కుమార్ (టీడీపీ)
12. యర్రగొండపాలెం – చంద్రశేఖర్ తాటిపత్రి – (వైసీపీ)

### నెల్లూరు :

1. ఆత్మకూరు– ఆనం రామనారాయణ రెడ్డి – (టీడీపీ)
2. గూడూరు – సునీల్ కుమార్ (టీడీపీ)
3. కావలి– దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి–(టీడీపీ)
4. కోవూరు– ప్రశాంతి రెడ్డి వేమిరెడ్డి–(టీడీపీ)
5. నెల్లూరు సిటీ– నారాయణ పొంగూరు –(టీడీపీ)
6. నెల్లూరు రూరల్– కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి–(టీడీపీ)
7. సర్వేపల్లి – సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (టీడీపీ)
8. సూళ్లూరుపేట– నెలవల విజయశ్రీ–(టీడీపీ)
9. ఉదయగిరి– కాకర్ల సురేశ్ –(టీడీపీ)
10. వెంకటగిరి – కురుగొండ్ల రామకృష్ణ (టీడీపీ)

### కర్నూలు :

1. ఆదోని– డాక్టర్ పార్థసారథి వాల్మీకి – (బీజేపీ)
2. ఆళ్లగడ్డ – భూమా అఖిలప్రియ (టీడీపీ)
3. ఆలూరు – బీ. విరూపాక్షి(వైసీపీ)
4. బనగానపల్లె – బీ.సీ జనార్థన్ రెడ్డి(టీడీపీ)
5. డోన్ – కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి (టీడీపీ)
6. కోడుమూరు– బొగ్గుల దస్తగిరి–(టీడీపీ)
7. కర్నూలు – టీజీ భరత్ –(టీడీపీ)
8. మంత్రాలయం– వై.బాలనాగిరెడ్డి –(వైసీపీ)
9. నందికొట్కూరు– జయ సూర్య–(టీడీపీ)
10. నంద్యాల– నాస్యం మొహమ్మద్ ఫరూఖ్ –(టీడీపీ)
11. పాణ్యం– గౌరు చరితారెడ్డి –(టీడీపీ)
12. పత్తికొండ– కేఈ శ్యామ్ కుమార్ –(టీడీపీ)
13. శ్రీశైలం– బుడ్డా రాజశేఖర్ రెడ్డి –(టీడీపీ)
14. ఎమ్మిగనూరు– బి.జయనాగేశ్వర రెడ్డి –(టీడీపీ)

### అనంతపురం :

1. అనంతపురం అర్బన్ – దగ్గుపాటి ప్రసాద్ (టీడీపీ)
2. ధర్మవరం– సత్యకుమార్ యాదవ్ –(బీజేపీ)
3. గుంతకల్లు– గుమ్మనూరు జయరాం –(టీడీపీ)
4. హిందూపురం – నందమూరి బాలకృష్ణ (టీడీపీ)
5. కదిరి – కందికుంట వెంకట ప్రసాద్ (టీడీపీ)
6. కళ్యాణదుర్గం – సురేంద్ర బాబు (టీడీపీ)
7. మడకశిర – ఎంస్.రాజు (టీడీపీ)
8. పెనుకొండ– ఎస్.సవిత –(టీడీపీ)
9. పుట్టపర్తి – పల్లె సింధూర రెడ్డి (టీడీపీ)
10. రాప్తాడు – పరిటాల సునీతమ్మ (టీడీపీ)
11. రాయదుర్గం – కాల్వ శ్రీనివాసులు (టీడీపీ)
12. శింగనమల – బండారు శ్రావణి (టీడీపీ)
13. తాడిపత్రి – జేసీ.అశ్మిత్ రెడ్డి (టీడీపీ)
14. ఉరవకొండ – పయ్యావుల కేశవ్ (టీడీపీ)

### కడప :

1. బద్వేలు – దాసరి సుధ (వైసీపీ)
2. జమ్మలమడుగు – ఆదినారాయణ రెడ్డి (బీజేపీ)
3. కడప – రెడ్డప్ప గారి మాధవి (టీడీపీ)
4. కమలాపురం – పుత్తా కృష్ణా చైతన్యరెడ్డి (టీడీపీ)
5. రైల్వేకోడూరు – అరవ శ్రీధర్ (జనసేన)
6. మైదుకూరు – పుట్ట సుధాకర్ (టీడీపీ)
7. ప్రొద్దుటూరు – వరదరాజుల రెడ్డి (టీడీపీ)
8. పులివెందుల – వైఎస్ జగన్మోహన్ రెడ్డి (వైసీపీ)
9. రాయచోటి – మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి(టీడీపీ)
10. రాజంపేట – అకేపాటి అమర్నాథ్ రెడ్డి (వైసీపీ)

### చిత్తూరు :

1. చంద్రగిరి – వెంకటమణి ప్రసాద్ పులివర్తి (టీడీపీ)
2. చిత్తూరు – గురజాల జగన్ మోహన్ (టీడీపీ)
3. గంగాధర నెల్లూరు – డాక్టర్. వీఎం థామస్ (టీడీపీ)
4. కుప్పం – నారా చంద్రబాబు నాయుడు(టీడీపీ)
5. మదనపల్లె – షాహజాన్ బాషా (టీడీపీ)
6. నగరి – గాలి భాను ప్రకాష్(టీడీపీ)
7. పలమనేరు – అమర్నాథ రెడ్డి (టీడీపీ)
8. పీలేరు – నల్లారి కిషన్ కుమార్ రెడ్డి(టీడీపీ)
9. పుంగనూరు – పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి –(వైసీపీ)
10. పూతలపట్టు – కె. మురళి మోహన్ (టీడీపీ)
11. సత్యవేడు – కోనేటి ఆదిమూలం (టీడీపీ)
12. శ్రీకాళహస్తి – బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి(టీడీపీ)
13. తంబళ్లపల్లె – ద్వారకానాథ రెడ్డి(వైసీపీ)
14. తిరుపతి – ఆరణి శ్రీనివాస్ (జనసేన)

# నక్కలని చేరదీస్తే.. ముంచేయరా?

- **బ్రిటీషోడికున్న తెలివి కూడా లేకపోతే ఎట్టా పాలిస్తారయ్యా ?**

1857 – బ్రహ్మాండం బద్దలయ్యింది . వాడు ఊహించని రీతిలో తిరుగుబాటొచ్చింది .

కేవలం సిపాయిలేనా? అనేక ప్రాంతాల్లో.. ప్రజా తిరుగుబాటయ్యింది.

కష్టపడి ఎట్టాగో అణిచేసాడు .

ఆలోచనలో పడ్డాడు...

మన పరిపాలన పై ప్రజల్లో ఇంత వ్యతిరేకత ఉందా ?

అరెరే .. ముందే తెలిసుంటే బాగుండేది .

ప్రెషర్ కుక్కర్‌కు సేఫ్టీ వాల్వ్ ..అంటే రక్షక కవాట ముంటుంది. అది లేక పోతే... లోపల నీటి ఆవిరి ఒత్తిడి ఎక్కువయ్యి పేలే ప్రమాదముంది .

ప్రజల్లో ఉన్న అసంతృప్తి ఎప్పటికప్పుడు తెలియాలి .. దానికి ఒక వ్యవస్థాగతమయిన సేఫ్టీ వాల్వ్ ఉండాలి అని కాంగ్రెస్ స్థాపనకు అల్లెన్ ఆక్టావియాన్ హ్యూమ్ లాంటి బ్రిటిష్ పాలక వర్గం వాడు సాయం చేసాడు ....

ఇది చరిత్ర.

కాలం మారింది .

ఇప్పుడు..

రాజకీయ పార్టీలు ప్రజల్లో అసంతృప్తి తెలియాలి. తెలిస్తే ఎప్పటికప్పుడు దానికి ఉపశమన చర్యలు చేపట్టొచ్చు.

రాజకీయాల్లో పుట్టి పెరిగిన మేధావులకు ప్రజల నాడి తెలియదా? తెలుసు .. కానీ సమాజంలో భిన్న కోణాలు. అధికారంలో ఉన్న ప్పుడు.. అన్ని కోణాల నుంచి సరైన ఫీడ్ బ్యాక్ వస్తుంది అనే గ్యారెంటీ లేదు .

అనగనగా ఒక ప్రభుత్వం .

ప్రభుత్వ పాఠశాలలు బాగుపడితే బడుగు బలహీన వర్గాల



కు లబ్ది కలుగుతుంది .. అని.. నిధులు కేటాయించి అనేక చోట్ల భవనాలు... టాయిలెట్‌లులాంటి సౌకర్యాలు కలిగించింది .

మంచి విషయం కదా?

కేవలం బిల్డింగ్ తో నాణ్యమయిన విద్య అందుతుందా ?

విద్య అంటే టీచర్‌లు, ప్రభుత్వ టీచర్లు .. అందరూ కాదు .. కొంత శాతం .. సరిగా పని చేయరు . పాఠం చెప్పరు .

ఇప్పుడేమి చెయ్యాలి ?

క్లాస్ రూమ్ ఇన్స్పెక్షన్ .. పని చేసే వారిని అభినందించాలి. చేయని వారిని మందలించాలి .

దీని కోసం ఒక అధికారిని రంగం లోకి దింపింది .

పాపం మనిషి మంచోడే .

కానీ .. అతి .. మహా అతి ...

అసలే తిరుగు లేని అధికారం.. వాస్తవ పరిస్థితులని బేరీజు వేసుకోకుండా.. టీచర్‌లను తిట్టడమే పనిగా పెట్టుకొన్నాడు ..

టీచర్ అంటేనే ఆత్మాభిమానం ..

రెండు పూట పస్తులుంటాడు కానీ... అవమానాన్ని భరించలేడు. పిల్లలకెదురుగా తిడితే... వారిలో కసి పుట్టదా ?

జరిగింది అదే .. ఒక్కో నియోగజక వర్గం లో ఈ అతి గారి వల్ల వెయ్యి రెండు వేల ఓట్లు జంప్ . ఒక్కో నియోజక వర్గం



లో అంత మంది ప్రభుత్వ టీచర్స్ ఉన్నారా? అని అడగకండి.

కసి .. మహా కసి .. బంధువులకు.. మిత్రులకు చెప్పి మరీ ప్రతిపక్షాలకు వేయించారు .

జస్ట్ ఇది ఒక కోణం .. ఉదాహరణకు కోసం

ప్రజల్లో ఫీలింగ్స్ తెలియకపోతే వచ్చే నష్టం ఎలా ఉంటుందో తెలియ చెప్పడం కోసం

పైడ్ ఏజెంట్స్ .. భారత రాజకీయ పార్టీలు ఈ విషయాన్ని ఎప్పుడో గ్రహించాయి. ఫలితమే .. ఏజెంట్ గోపిలు ..

ప్రశాంతంగా డబ్బులు తీసుకొని రాజకీయ పార్టీ లకు సూచనలు సలహాలు ఇచ్చే వారొచ్చారు .

ఇప్పుడు ఇంకో కథ చెబుతా !

అదొక రాజకీయ పార్టీ.. అధికారం కోల్పోయింది. అవతలి పక్షానికి బీహార్ నుంచి వచ్చిన ఏజెంట్ గోపి వున్నాడు.

మనకు లేకపోవడం వల్లే ఓటమి అనుకొని ఇక్కడి వాడిని ఈ పనికి కుదుర్చుకుంది.

వాడు మహాముదురు.. వీరికి సూచనలు సలహాలు ఇస్తూనే.. ఇక్కడి విషయాలు అక్కడికి చేర వేయడం మొద లెట్టాడు. ఆరా తీసి విషయం తెలుసుకొన్న పార్టీ యువ నాయకుడు.. నువ్వు పోరా నాయినా అని సాగనంపాడు.

ఆ కోపంతో కౌటింగ్‌కు రెండు రోజుల ముందు ఈ పార్టీ ఓడిపోతుంది అని బోగస్ సర్వే వదిలాడు.

తన బోగస్ సర్వే వల్ల తనను వొగ్గేసిన పార్టీకి నష్టం కలగదు అన్న కామన్ సెన్స్ లేనోడు ..

ఇంతోసి మేధావులను సలహాల కోసం కుదుర్చుకున్న వారిని ఏమనాలి ?

ఈయన బోగస్ సర్వే వల్ల.. అధికార పార్టీ అభిమానులు బెట్టింగ్స్ లో నష్టపోయారు .

ఇది కేవలం కథ మాత్రమే.. నిజ జీవితంతో సంబంధం లేదండోయ్.. ఏమయ్యా రాజకీయ నాయకులూ .. మీకు ఇంత తెలివి తెలివితేటలున్నాయి కదా ? ఇంతబతుకు బతికి... అని సామెత చెప్పినట్టు .. నక్కలని చేరదీస్తే.. ముంచేయరా ?

ఇంత సువిశాల సమాజంలో సూచనలు సలహాల కోసం మంచి వారే కరువయ్యారా ?

మీరిచ్చే డబ్బులు .. బిరుదులు.. బుగ్గ కార్లు కోసం కాదు .. పిలిచి "ఏమండీ.. ఈ విషయంపై మీ అభిప్రాయం చెప్పండి" అంటే... సొంత వాహనంలో వచ్చి ఫ్రీగా.. సంతోషంగా సలహాలు ఇచ్చి పోతారు కదా స్వామి .

సింగపూర్ గురించి తరచూ మాట్లాడుతుంటారు ఇక్కడి నాయకులు. అక్కడి ప్రభుత్వం మేధావులను.. నిపుణులను పిలిచి సలహాలు తీసుకొంటుంది అనే విషయం తెలియదా?

**(వాసిరెడ్డి అమర్నాథ్)**

5


జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 06, జూన్ 2024

## చంద్రబాబుకు శుభాకాంక్షలు చెప్పిన మహేశ్‌బాబు





హైదరాబాద్, మహానాడు: ఎన్నికల ఫలితాల్లో ఘన విజయం సాధించిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి సినీ నటుడు మహేశ్‌బాబు శుభాకాంక్షలు తెలిపారు.

'ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాబోతున్న నారా చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు.. మీ హయాంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నా" అంటూ ట్వీట్ చేశారు.



## ● లోకేష్‌కు విజేతల అభినందనలు

అమరావతి: ఇటీవలి ఎన్నికల్లో విజయం సాధించిన వారిని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అభినందించారు. ఈ సందర్భంగా గెలుపు పత్రాలతో తన వద్దకు వచ్చిన ఎమ్మెల్యే, ఎంపీలను లోకేష్ అభినందిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. మరో 30 ఏళ్లు మీ నియోజకవర్గాల్లో.. టీడీపీ జెండా ఎగురవేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

**అందరికీ అందుబాటులో ఉండండి**

**- నారా లోకేష్**







# ప్రవాసాంధ్రులు పోరాటయోధులు

● తెలుగుదేశానికి ఓటేసిన ఎన్ ఆర్ ఐలకు కృతజ్ఞతలు

● ప్రవాసాంధ్రుల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉంది

● టీడీపీ ఎన్ఆర్ఐ కో ఆర్డినేటర్ కోమటి జయరాం

అమరావతి, మహానాడు:

తెలుగుదేశం పార్టీకి ఓటేసిన ప్రవాసాంధ్రులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాము. సొంత గడ్డపై మమకారంతో మీరు దేశ, విదేశాల నుంచి వచ్చి కూటమికి ఓటేశారు. తెలుగుదేశంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నమ్మి కూటమిని గెలిపించారు. ప్రవాసాంధ్రులు గొప్ప పోరాటయోధులు. వారి త్యాగనిరతి వెలకట్టలేనిది. కూటమి విజయంలో ప్రవాసాంధ్రులు అందించిన సహకారం మరువలేనిది.

తెలుగుదేశం పార్టీ అఖండ విజయంలో ప్రవాసాంధ్రులు భాగస్వాములు. టీడీపీ గెలుపు కోసం మీరు చేసిన త్యాగాలు వెలకట్టలేనివి. పలువురు ఎన్ ఆర్ ఐలు జీతాన్ని సైతం వదులుకుని రెండు, మూడు నెలల ముందే సొంతూళ్లకు వచ్చి ఎన్డీఏ కూటమికి గెలుపుకు పాటుపడ్డారు. వారి రుణం తీర్చుకోలేది. పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీకి విదేశాల్లో స్థిర పడిన తెలుగువారు అండగా నిలబడుతున్నారు.

ఖచ్చితంగా ప్రవాసాంధ్రుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది. మీరు ఆశించిన విధంగా ఏపీని అభివృద్ధిలో దేశంలోనే అగ్రపథంలో నిలబెడతాం. ఆంధ్రుల కలల రాజధాని అమరావతి పూర్తి చేస్తాం. ఏపీ జీవనాడి పోలవరం కల సాకారం చేస్తాం. రాష్ట్రాభివృద్ధిలో ప్రవాసాంధ్రులు కూడా భాగస్వాములు కావాలి. పెట్టుబడులు పెట్టండి. కంపెనీలు స్థాపించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి.

# ప్రజలపై నెపాన్ని నెట్టడం సిగ్గుచేటు

● జగన్ చెప్పిట్లే ఏపీ ఫలితాలు చూసి దేశం ఆశ్చర్యపోయింది

● ప్రజలు ఇచ్చిన తీర్పు 5 కోట్ల ఆంధ్రుల విజయం

● ప్రజా తీర్పుపై ఆత్మ విమర్శ చేసుకోకుండా ప్రజలపై నెపాన్ని నెట్టడం సిగ్గుచేటు

● నీతిలేని రాజకీయ నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది జగన్ రెడ్డే

● ప్రజలే జగన్ రెడ్డిని మోసం చేశారంటూ వైసీపీ సోషల్ మీడియా ప్రచారం చేయడం హేయమైనచర్య

● టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

మంగళగిరి, మహానాడు

ప్రజలే తనను మోసం చేశారంటూ జగన్ రెడ్డి మాట్లాడటం కంటే సిగ్గుమాలిన, హేయమైన చర్య ఇంకోకటి లేదని టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రజా తీర్పుపై ఆత్మ విమర్శ చేసుకోకుండా ప్రజలపై నెపాన్ని నెట్టడం సిగ్గుచేటన్నారు. జగన్ అరాచక, నిరంకుశ, నియంతృత్వ పాలనను కూకటి వేళ్లతో ప్రజలు పెకిళించారని తెలిపారు. జగన్ చెప్పిట్లే ఏపీ ఫలితాలు చూసి దేశం ఆశ్చర్యపోయిందన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు.. 5 కోట్ల ఆంధ్రుల విజయమని పేర్కొన్నారు.

నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. నీతిలేని రాజకీయ నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది జగన్ రెడ్డే. అమ్మఒడి ఇచిన అమ్మలు, అవ్వతాతలు మోసం చేశారనడం దారుణం. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రత్యేహొదా సాధించలేదు, సీపీఎస్ రద్దు చేయలేదు, జాబ్ క్యాలెండర్ విడుదల చేయ లేదు, మెగా డీఎస్సీ వదల్లేదు. అందుకే ప్రజలు సరైన తీర్పును ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను జగన్ రెడ్డి మోసం చేసినందుకే ఈ తీర్పు ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై హత్యలు, అత్యాచారాలు, అరాకాలు జరుగుతున్నా జగన్ రెడ్డి నోరు మెదపనందుకే ఈ జగన్ పాలనను ప్రజలు ఓట్లతో అధ:పాతాళానికి తొక్కారు.

రాజధాని పేరుతో మూడుముక్కలాటాడి రాజధానికి ఒక్క ఇటుక రాయి కూడా వేయకుండా రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసినందుకే జగన్ రెడ్డిని ఘోరం ఓడించారు. ఏపీకి జీవనాడిగా మారే పోలవరాన్ని ముంచినందుకే వైసీపీని పాతిపెట్టారు. పాలకులు అనే వాళ్లు యజమానులు కాదు సేవలకు అనే వాస్తవాన్ని మరిచిపోయి జగన్ రెడ్డి ఒక హిట్లర్, ముసోలిని, ముసారఫ్ లను మించినటవంటి నిరంకుశ, నియంతృత్వ పాలనను సాగించాడు.

అందుకే ప్రజాగ్రహంలో జగన్ రెడ్డి కొట్టుకుపోయాడు. మళ్లీ ప్రజల తీర్పును అపహాస్యం చేసేలా మాట్లాడటం సిగ్గుమాలిన చర్య. ప్రజలు విజ్ఞతతో ఓట్లు వేస్తే ఆ విజ్ఞతను ప్రశ్నించేలా, నింధలు వేసేలా మాట్లాడటం దారుణం. తన తప్పిదాలు, తన చేతగాని తననాన్ని ప్రజలమీద నెడుతున్న ఏకైక



ముఖ్యమంత్రి ఈ జగన్ రెడ్డి. 99% మేని ఫెస్టోను అమలు చేశానని పదే పదే అబద్దం చెబితే అది నిజం కాదని జగన్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలి.

జగన్ రెడ్డి అధికారంలోకి రాక ముందు ఏం చెప్పాడు... వచ్చాక ఏం చేశాడు? 25మంది ఎంపీలను ఇస్తే ప్రత్యేక హొదా తెస్తా అన్నాడు.. రాజ్యసభతో కలిసి మొత్తం 31 మంది ఎంపీలు ఉన్నా ప్రత్యేక హొదాను సాధించలేదు. వారంలో సీపీఎస్ రద్దు అన్నాడు ఆ హామీనే తుంగలో తొక్కాడు. ప్రతి సంవత్సరం డీఎస్సీ, మెగా డీఎస్సీ అన్నాడు ఒక్కసారి కూడా ఇవ్వలేదు. ప్రతి జనవరి జాబ్ క్యాలెండర్ అన్నాడు. ఐదు జనవరిలు పూర్తి అయినా ఒక్క జాబ్ క్యాలెండర్ లేదు. పోలవరాన్ని 2020 జూన్ కు పూర్తి చేస్తామని ఒకసారి, 2021 అగస్టు కు పూర్తి చేస్తానని మరోసారి 2022 డిసెంబర్ అని మరోసారి మాట మారుస్తూ పోయి పోలవరాన్ని ఎలా ముంచారో ప్రజలందరికి తెలుసు.

ప్రతి పక్ష నాయకుడిగా అమరావతిని స్వాగతిస్తున్నానని అప్పుడు రాజధానికి 30 వేల ఎకరాలుండాలని చెప్పిన జగన్ రాజధానికి ఒక్క ఇటుక వేయక పోగా 3 మూడు ముక్కల ఆట ఆడి అమరావతిని ముంచాడు. అధికారంలోకి వచ్చిన వారంలో ప్రజా వేధికను కూల్చి రాష్ట్రాలో అరాచకాన్ని ప్రారంభించాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల 138 సంక్షేమ పథకాలు రద్దు చేశాడు. సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించించి దోచుకున్నాడు. అన్న క్యాంటిన్‌లను రద్దు చేసి పేదల పొట్టకొట్టాడు. పెళ్లికానుకు రద్దుచేసి ఆడ బిడ్డలకు అన్యాయం చేశాడు.

మద్యపాన నిషేధం అని బ్రాందీ షాప్ లను సొంతం చేసుకుని కల్తీ మద్యం, నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారు. ఏపీలో మైన్స్ ను, గనులను కొల్లగొట్టారు. విలువలైన ప్రభుత్వ భూములను కొట్టేశారు, ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి దోచుకున్నారు. వ్యక్తుల ఆస్తులను కొల్లగొట్టడానికి ల్యాండ్ టైటింలింగ్ యాక్ట్ తీసుకు వచ్చారు. అధ్వాన రోడ్లు అధ్వానంగా ఉన్నా గుంతలు కూడా పూడ్చలేదు.

నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదలపై పెనుభారం మోపారు. ఎన్టీరామారావు స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే... జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత 24 శాతానికి కోత పెట్టాడు. వైసీపీ ఐదేళ్ల పాలనలో దళితులపై హత్యలు, అత్యాచారాలు, శిరోముండన ఘటనలకు గురైనా కనీసం నోరు విప్పక పోగా.. దళిత బిడ్డను డోర్ డెలివరి చేసిన వ్యక్తిని వెనకేసువచ్చాడు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశాడు. దళితుల 27 సంక్షేమ పథకాలు రద్దు చేశాడు. రాజధానికోసం రైతులు భూములు ఇస్తే మహిళా రైతులను బూట్ల కాళ్లతో తన్నించాడు.

ఇంటి పన్ను, నీటి పన్ను, చెత్త పన్ను ఇలా పన్నులతో జనాన్ని దోచుకున్నాడు. 12,900 గ్రామా పంచాయతీలను సంక్షోభంలోకి నెట్టాడు. కేద్రం ఇచ్చిన నిదులు ధారి మళ్లించి సర్పంచ్‌లను భిక్షాటనకు తీసుకు వచ్చాడు. కోవిడ్ సమయంలో కేంద్రం ఇచ్చిన రూ.1000 తప్పా వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి సాయం చేయలేదు. పక్క రాష్ట్రాల్లో కేంద్రం ఇచ్చిన వెయ్యికి నాలుగు వేల నుండి ఐదు వేల వరకు ఇచ్చి ఆ రాష్ట్రాల్లో కోవిడ్ సమయంలో ప్రజలను ఆదుకున్నారు. ఇక్కడేమో కేంద్రం ఇచ్చిన ఉచిత బియ్యాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం పేదలకు ఇవ్వలేదు. వైసీపీ పాలనలో వరి రైతులు, ఆక్వా రైతులు క్రాప్ హాలిడేలు ప్రకటించారు.

జగన్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చింది డబ్బులు కూడబెట్టుకోవడానికే ప్రజలకు సేవ చేయడబానికి కాదు. 2004లో రాజశేఖర్ రెడ్డి అఫిడవిట్ వేసికనప్పుడు జూబ్లిహిల్స్ లో చిన్న ఇల్లు, రెండు లక్షల బ్యాంక్ బ్యాలెన్స్ అని చూపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే లక్షల కోట్లు ఎలా వచ్చాయి? తండ్రి అధికారం అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి దోచుకున్నాడు. 2019లో కూడా జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత శ్యాండ్, ల్యాండ్, మైన్స్, వైన్స్‌తో ఎక్కడికి అక్కడ ఆదాయాన్ని పంచుకుని దోచుకున్నారు.

రాష్ట్రాన్ని భాగాలుగా విభజించి దోచుకోవడానికి విజయసాయిరెడ్డి, వైవీసుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డిలాంటి నాయకులను పెట్టుకున్నాడు. అందుకే ప్రజలు వైసీపీకి ఘోర ఓటమిని ఇచ్చారు. ఐదేళ్లు అబద్దాన్ని నమ్ముకున్న ఈ జగన్ రెడ్డి నిన్న కూడా అబద్దాలే మాట్లాడారు. ఎవరైనా కొనఊపిరితో ఉంటే నిజం మాట్లాడుతారు. జగన్ ఊపిరి పోతున్న నిజం మాట్లాడలేకపోతున్నాడు.

ఘోర ఓటమిపై ఆత్మ పరిశీలన చేసుకోకుండా ప్రజల మీద నింధలు వేయడం, ప్రజలపై అక్కసు కక్కడం చాలా హేయమైన చర్య. నేను బటన్ నొక్కుతున్న మీరు కూడా బటన్ నొక్కమంటే ... ఈ ఐదేళ్ల అరాచక, కక్షపూరిత, నిరంకుశ, నియంతృత్వ అవినీతి పాలనకు సరైన బటన్ నొక్కి జగన్ అధ:పాతాలనానికి తొక్కి ప్రజలు బుద్ధి చెప్పారు. ఇప్పటికైనా జగన్ నియంతృత్వ, నిరంకుశ విడనాడి ప్రజా బద్ధంగా నడుచుకోవాలి

ఈవిఎంల తీర్పుపై వైసీపీ నేతల మాటలు ప్రజాస్వామ్య తీర్పును కించపరచడమే. ప్రజలు చాలా కసితో ఓట్లు వేశారు. 1983లో టీడీపీ ఆవిర్భవించినప్పుడు కూడా లేని ప్రభంజనం 2024 లోకనిపించింది. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంత చెత్తగా పరిపాలించిన ముఖ్యమంత్రి ఎవరూ లేరని ప్రజలు తీర్పుతోనే అర్థం అవుతుంది. తాడేపల్లి ప్యాలెస్ ను వదిలి జగన్ రెడ్డి అడుగు బయటపెట్టలేదు... ఏ శాసన సభ్యుడికి జగన్ రెడ్డిని కలవడానికి అపాయింట్ మెంట్ కూడా ఇవ్వలేదు.

ఒకవేళ అడుగు బయటపెడితే పరదాల చాటున, పోలీసుల భద్రతతో బయటకు వచ్చిన పరిస్థితి. అభివృద్ధి సంక్షేమం మీద జగన్ రెడ్డి ఒక్క రోజు కూడా దృష్టి పెట్టలేదు... ఇసుకలో, మందులో, మట్టిలో ఎలా దోచుకోవాలన్నదే జగన్ ద్యాసంతా అందుకే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారు. నాయకుడు ఎప్పుడూ ప్రజలతో మమేకం కావాలి. ప్రజల సమస్యల సమస్యలను పట్టించుకోవాలి ప్రజల్లో ఉండాలి. దాన్నిజగన్ రెడ్డి మరిచాడు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com


డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 06, జూన్ 2024

# ఇవే జగన్‌కు శాపాలు అయ్యాయా?


గత ఎన్నికల్లో బలమైన స్లోగన్ వినిపించింది. జగన్‌ను గెలిపించాలని బలమైన నినాదాలు ప్రజల్లోకి చొచ్చుకెళ్లాయి. అంతకుమించి సీఎంగా జగన్‌ను చూడాలని సగటు వైసీపీ అభిమాని కోరుకున్నాడు. కేవలం నలుగురు నాయకులపై ఆధారపడి సీనియర్ నేతలు మాటలు పెడచెవిన పెట్టారని వాలంటీర్ వ్యవస్థతో నాయకత్వాన్ని నిర్వీర్యం చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.

ఉద్యోగ సంఘాల నాయకులతో సైతం ఆయనే చర్చలు జరపాలి. ప్రభుత్వం తరఫున ప్రకటనలు చేయాలి. అటు క్షేత్రస్థాయిలో నాయకుడికి నాయకత్వానికి మధ్య వారధి కూడా సజ్జలే.

ఇసుక విధానం, మద్యం విధానం చివరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వైసీపీకి చావు దెబ్బతీసాయి. నవరత్నాల్లో అన్ని చేసామని చెప్పారే కానీ.. హామీ ఇచ్చిన మద్య నిషేధం గురించి కనీస స్థాయిలో కూడా ఆలోచన చేయలేదు. ఇవన్నీ ప్రతికూల










జగన్ తర్వాత వైసీపీలో నెంబర్ టూగా విజయసాయిరెడ్డి ఉండేవారు. పార్టీ కోసం హార్ట్ ఫుల్‌గా పని చేసే వారిలో ముందంజలో ఉండేవారు. వైసిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో పని చేస్తూ వచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత సజ్జల రామకృష్ణారెడ్డి ఎంటరయ్యారు. వై వి సుబ్బారెడ్డికి ప్రమోట్ చేశారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వంటి వారిని అందలమెక్కించారు. విజయ్ సాయి రెడ్డి లాంటి నేతలను నిర్లక్ష్యం చేశారు.

అంతెందుకు నెల్లూరుకు చెందిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వంటి నమ్మకస్తులను దూరం చేసుకున్నారు. ఆర్థికంగా అండగా నిలిచే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెళ్లిపోవడంతోనే నెల్లూరులో వైసీపీ పతనం ప్రారంభమైంది. అటు ప్రకాశం జిల్లాలో మాగుంట శ్రీనివాసుల రెడ్డిని సైతం దూరం చేసుకున్నారు. ఎన్నికలకు ముందు కొందరు నాయకులను చేజేతులా దూరం చేసుకున్నారు జగన్.

వాలంటీర్ వ్యవస్థతో కిందిస్థాయి క్యాడర్‌ను దూరం పెట్టారు. సచివాలయ వ్యవస్థతో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారు. గత ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేసిన ఏ వర్గాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవు. పేరుకే మంత్రులు కానీ అందరూ డమ్మీలే. ఏ నిర్ణయం తీసుకోవాలన్న సజ్జలే తీసుకోవాలి. చివరికి పరిస్థితులే. వై నాట్ 175 అన్న నినాదం ముమ్మాటికీ తప్పిదమే. ఆ నినాదం ఇస్తూ అభ్యర్థులను మార్చడం మరో తప్పిదం. తనను చూసి ఓటేస్తారని నేను బటన్లు నొక్కుతానని మీరు ప్రజలకు చెప్పండి అని అనడం కూడా జగన్ పతనానికి, సొంత పార్టీ నాయకుల్లో పట్టు పోవడానికి ఒక కారణం. ఇవన్నీ ఒక ఎత్తు అయితే ఆయన తీసుకునే నిర్ణయాలు శాపంగా మారాయి.

ప్రత్యర్థులను నిర్వీర్యం చేయాలన్న ఆలోచన సైతం జగన్ కు మైనస్‌గా మారింది. ఎన్నికలకు ముందు చంద్రబాబును టచ్ చేయడం ఆయనకు సానుభూతి కల్పించినట్టు అయింది. కేవలం సంక్షేమాన్ని నమ్ముకొని అభివృద్ధిని విడిచిపెట్టడం కూడా ఒక మైనస్. ప్రజలకు సంక్షేమ పథకాలు ఇస్తున్నాం కాబట్టి ప్రజలు ఓటు వేస్తారని భావించడం కూడా ఒక అనాలోచితమే.

స్థానిక సంస్థల ఎన్నికలు, ఉప ఎన్నికల్లో గెలుపును బలంగా భావించారు. కానీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిని మాత్రం పరిగణలోకి తీసుకోలేదు. ఉద్యోగ ఉపాధ్యాయుల విషయంలో సైతం అనాలోచిత నిర్ణయాలతో ముందుకు సాగారు. పట్టుదలతో ముందుకు పోయి వారిని ప్రత్యర్థులుగా మార్చుకున్నారు. ఇవన్నీ వైసీపీకి మైనస్‌లే. సీఎం జగన్‌కు శాపాలు అయ్యాయి.

**- రవి**

# ఇంతకూ.. మోడీ గెలిచారా? ఓడారా?!

ప్రజల తీర్పు మోడీకి గట్టి "వార్నింగ్" కదా! అమిత్ షా ముఖం మాడింది! రాత్రి చూశా! బీజేపీ సొంతంగా 350కిపైగా గెలుస్తామన్నారు! ఎన్డీయే కూటమిగా 400 మావేనన్నారు! 2019లో గెలిచిన 303 సంఖ్య కాస్తా 240కి దిగజారింది! అతిపెద్ద పార్టీగా మాత్రమే మిగిలింది. మిత్రపక్షాలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది!

"బాలరాముడు" ఆగ్రహించాడేమో! అయోధ్యలో బిజెపి ఓటమి పాలయ్యింది. యోగీ ఆధిత్యనాథ్ అధికారంలో ఉన్నా! మోడీ వారణాశి నుండి ప్రాతినిథ్యం వహిస్తున్నా! యు.పి.లో సగానికిపైగా స్థానాల్లో ఓటమే! 2019లో గెలిచిన 64 సంఖ్య 33కు దిగజారింది.

రాజస్థాన్‌లో అధికారంలో ఉన్నా, మంగళ సూత్రం సెంటిమెంటును రెచ్చగొట్టి, మత విద్వేషాన్ని వెదజల్లినా, 2019లో గెలిచిన 21 సంఖ్య 14కు పడిపోయింది! హరియాణాలో అధికారంలో ఉన్నా, ముఖ్యమంత్రిని మార్చినా, తొమ్మిది నుండి సంఖ్య ఐదుకు పడింది.

శివసేన - ఎన్సీపీ పార్టీలను చీల్చి, తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా, మహారాష్ట్రలో 23 నుండి 9కి దిగజారింది. పశ్చిమ బంగాల్ లో పాగా వేస్తామన్నారు. 2019లో గెలిచిన 18 నుండి 12కు పడ్డారు.

బీహార్‌లో వ్రతం చెడి నితీశ్ తో జట్టు కట్టారు. 2019లో గెలిచిన 17లో 12 నిలబెట్టుకున్నారు. ఝార?ండ్ ముఖ్యమంత్రిని జైలుకు పంపినా, 2019లో గెలిచిన 11 నుండి 8కి చేరారు. కర్ణాటకలో ఏడాది క్రితం అధికారం పోయింది. గాలి జనార్ధన్ రెడ్డిని అక్కున చేర్చుకున్నారు. 2019లో గెలిచిన 25లో 17 నిలబెట్టుకో గలిగారు.

మణిపూర్‌లో అధికారాన్ని వెలగబెడుతూ, జాతుల మధ్య సంక్షోభం సృష్టించి, 2019లో గెలిచిన ఒక్క స్థానాన్ని కూడా కోల్పోయారు. పంజాబ్ లో ఉన్న రెండూ పోయాయ్!చండీఘర్ కూడా పోయింది. ఇంత జరిగినా, కాస్తా కూడా పశ్చాత్తాపం లేకుండా "కింద పడ్డా నాదే గెలుపంటూ" బడాయికొడుతూ మోడీ రాత్రి చేసిన ఊక దంపుడు ప్రసంగం విన్నప్పుడు ఆయనకు ఎంత అధికార దాహం ఉన్నదో ఆయన ముఖ కవళికలే తెలియజేశాయి.

నైతిక విలువలకు విలువిచ్చే వారైతే 2024 సాధారణ ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పు తన ప్రభుత్వం అనుసరించిన సామాజిక - ఆర్థిక - రాజకీయ విధానాలపై ఇచ్చిన తీర్పుగా భావించి, బాధ్యతల నుండి తప్పుకుంటున్నాని ప్రకటించే వారు. కానీ, ఆయన "చాయ్ వాలా" నరేంద్ర మోడీ కదా!

నిజమే ఒడిశాలో గెలిచారు. నవీన్ పట్నాయక్ గారు వృద్ధాప్యంలో ఉన్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తడం సహజం. బిజెడి కుటుంబ పార్టీ. ఆయనకు వారసులు లేరు. తనకు విశ్వాసపాత్రుడైన, తమిళనాడుకు చెందిన ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని స్వచ్ఛంద పదవీ విరమణ చేయించారు. ఆయనకు పార్టీ బాధ్యతలను అప్పగించే ఆలోచనల్లో నవీన్ పట్నాయక్ ఉన్నారన్న ఊహాగానాల మధ్య ఎన్నికలు జరిగాయి. 25 ఏళ్ళ పాటు పాలన చేశారు.

ప్రభుత్వ వ్యతిరేకత ఉండడం సహజం. గతంలో అధికారాన్ని వెలగబెట్టిన కాంగ్రెస్ ప్రతిష్ట కోల్పోయింది. మళ్ళీ





ప్రత్యామ్నాయంగా ఎదగలేక పోయింది. ఈ పూర్వరంగంలో బిజెపి "డబుల్ ఇంజన్" నినాదంతో రంగ ప్రవేశం చేసింది. ఆ రాష్ట్రానికి చెందిన గిరిజన మహిళను అత్యున్నతమైన భారత రాష్ట్రపతిగా ఎంపిక చేశారు. భారత జాతి మహదానందం పడింది, గౌరవించింది. మీరు రాజకీయ లబ్ధి పొందారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల విజయంలో మోడీ పాత్ర ఏమీ లేదు. అంతో ఇంతో ప్రతికూల ప్రభావమే పడింది. బీజేపీ ఆరు లోక్ సభ స్థానాల్లో పోటీ చేసి, మూడింటిలో ఓడిపోయింది. మోడీ ప్రభుత్వం పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల వ్యతిరేకతకు ప్రబల నిదర్శనం.

తెలంగాణలో నాలుగు నుండి ఎనిమిదికి ఎగబాకారంట. అది నిజమే. తెలంగాణలో కేసీఆర్ పార్టీ అయిన బి.ఆర్.ఎస్. ఎత్తిపోయింది. పర్యవసానంగా బిజెపి కాస్తా పుంజుకొన్నది. అంతే!

కేరళలో అడుగు పెట్టారు. ఒక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఒకే! మధ్యప్రదేశ్‌లో పార్టీ ఫిరాయింపులతో కాంగ్రెస్ ను చావుదెబ్బకొట్టారు. శాసన సభ ఎన్నికల్లోను, తాజాగా లోక్ సభ ఎన్నికల్లో కూడా స్వీప్ చేశారు. డిల్లీ ముఖ్యమంత్రిని ఎన్నికల ముంగిట జైలుకు పంపి, బిజెపికి ఉన్న ఏడు లోక్ సభ స్థానాలను నిలబెట్టుకున్నారు.

***- టి. లక్ష్మీనారాయణ***

# ఉద్యోగులే ముంచేశారు

ప్రతి పార్టీకి ఒక సొంత ఓటు బ్యాంక్ వుంటుంది. అది ఎప్పటికీ మారదు.మన రాష్ట్రం లో వైఎస్ఆర్సీపీ కి 40 శాతం, తెలుగు దేశం కు 40 శాతం వుంటుంది. ఎవరు ఎన్ని ఉచితాలు ఇచ్చిన వీరిలో మార్పు రాదు.మిగిలిన 20 శాతం మారుతూ ఉంటుంది .ఈ 20 శాతం పార్టీ విజయం ను నిర్దేశిస్తుంది.

ఈ 20 శాతం లో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వస్తారు.ఈ విషయంలో వైఎస్ఆర్సీపీ పొరపాటు చేసింది. సుమారు 6 లక్షల మంది ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు కలిపితే 20 లక్షలు పైగా ఉంటారు. అటువంటి వారిని పట్టించుకోకుండా వారికి రావలసిన ఆర్థికం లు రెండు మూడు సంవత్సరాలు పెండింగ్‌లో పెట్టడం అడిగితే అరెస్టు లు బెదిరించడం చేయటం వలన



ఈ పరిస్థితి తలెత్తింది.


ప్రతి ఉద్యోగి కీ కుటుంబం, బంధువులు వుంటారు. అనే విషయం పాలకులు గుర్తించ లేకపోయారు. పోస్టల్ బ్యాలెట్ లు పూర్తిగా ఏకపక్షంగా పడటం వలనకూడా ఓటర్లు ఆలోచించారు. అందువల్ల విజయం ఏకపక్షంగా ఏర్పడింది.

**- బాలు**

# పద్మనాభరెడ్డిగా పేరు మార్చుకుంటున్నా: ముద్రగడ

**కాకినాడ:** తన పేరును పద్మనాభ రెడ్డిగా మార్చమని గెజిట్ పబ్లికేషన్ కోసం పేపర్లు రెడీ చేసుకున్నానని ముద్రగడ పద్మనాభం తెలిపారు. సవాల్‌లో నేను ఓడిపోయాను కాబట్టి నా పేరు మార్చుకోవడానికి సిద్ధమవుతున్నాను. జనం కోసం కష్టపడ్డ జగన్‌ను గౌరవించకపోవడం బాధాకరం.

నా రాజకీయ ప్రయా ణం జగన్‌తోనే కొనసాగుతుంది. జగన్ సంక్షేమ కార్యక్రమాలను ఎందుకు ఆదరించలేదో తెలియడం లేదు. కూటమికి శుభాకాంక్షలు అంటూ వ్యాఖ్యానించారు.



# ఇరాన్ 1951 - భారత్ 2024 !

కొద్ది పాటి మార్పులతో ఒకే విధంగా పోలికలు ఉన్నాయి.

ఇరాన్ 1951 కి భారత్ 2024కి సంబంధం ఏమిటి అని అనుకుంటున్నారా?

మొహమ్మద్ మోసాదేగ్ – నరేంద్ర మోడీ.

ఇరానియన్లు అమెరికాని 'లాండ్ ఆఫ్ డెవిల్స్' అని ఎందుకు పిలుస్తారో తెలుసా?

1951 లో మొహమ్మద్ మోసాదెగ్ ఇరాన్ ప్రధాన మంత్రి అయ్యాడు.

మొహమ్మద్ మోసాదెగ్ ప్రధాని అయ్యే నాటికే ఇరాన్ లోని ఆయిల్ నిక్షేపాల మీద బ్రిటీష్ ఆయిల్ కంపెనీల పట్టు ఉండేది!

ఇరాన్ లో ఉత్పత్తి అయ్యే క్రూడ్ ఆయిల్ లో 84% శాతం బ్రిటన్ కి వెళ్ళేది.

కేవలం 14 % ఇరాన్ వాడుకునేది!

మొహమ్మద్ మోసాదెగ్ గొప్ప దేశ భక్తుడు. తన దేశ సంపద అయిన క్రూడ్ ఆయిల్ 84% బ్రిటన్ కి వెళ్లడం ఇష్టం లేదు.

అలాగే తమ దేశ ఆయిల్ వ్యాపారం మీద విదేశీ సంస్థలు పెత్తనం చెలాయిస్తూ ఉండడం మీద తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసే వాడు.

మార్చి 15,1951 లో మహమ్మద్ మోసాదేగ్ ఇరాన్ పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టాడు ఇరాన్ ఆయిల్ పరిశ్రమ ను జాతీయం చేయాలని. బిల్లు అత్యధిక మెజారిటీ తో ఆమోదం పొంది అది చట్టం అయ్యింది!

అప్పటి నుండి మొత్తం ఆయిల్ పరిశ్రమలు అన్నీ ప్రభుత్వ అధీనంలోకి వెళ్ళాయి!

ఇరాన్ ఆయిల్ కోసం ఎవరు ఒప్పంద చేసుకోవాలన్నా నేరుగా ఇరాన్ ప్రభుత్వంతో చేసుకోవాలి!

*******

మొహమ్మద్ మోసాదేగ్‌ను గొప్ప దేశ భక్తుడుగా అభివర్ణిస్తూ టైమ్స్ మాగజైన్ తమ పత్రిక ముఖచిత్రం మహమ్మద్ మోసాదేగ్ తో ప్రచురించింది Man of the year 1951 ' అని టైటిల్ పెట్టి!

*******

ఇరాన్ ఆయిల్ పరిశ్రమ జాతీయం కావడం చేత బ్రిటన్ నష్ట పోయింది!


ఆయిల్ పరిశ్రమ ప్రైవేట్ వ్యక్తుల చేతిలో ఉన్నంత కాలం బ్రిటన్ ఆయిల్ సంస్థలు యదేచ్ఛగా తమ వ్యాపారం చేశాయి!

బ్రిటన్ చూస్తూ కూర్చోలేదు! చిన్నవి, పెద్దవి కుట్రలు చేసింది మహమ్మద్ mossadeghకి వ్యతిరేకంగా!

1. మొదట మహమ్మద్ మోస్సదేగ్‌కి భారీ మొత్తంలో లంచం ఇవ్వడానికి ప్రయత్నించి విఫలం అయ్యింది!

2. అందమైన అమ్మాయి లతో హనీ ట్రాప్ చేయడానికీ ప్రయత్నించి విఫలం అయ్యింది!

3. సైనిక కుట్ర చేయించి మహమ్మద్ మోస్సదేగ్ ను కోలదోయాలని చూసింది కానీ సైన్యం ముందుకు రాలేదు ఎందుకంటే ఇరాన్ ప్రజలలో మహమ్మద్ మోస్సదేగ్ కి ఉన్న



ఆదరణ చూసి ప్రజలు తిరగబడతారు అని భావించింది సైన్యం!

సైన్యం భయానికి కారణం ఇరాన్ ప్రజలలో మహమ్మద్ మోస్సదేగ్ కి ఉన్న ఆదరణ ఎలాంటిది అంటే సైన్యాధ్యక్షుడిని కూడా ప్రజలు వదలరు అనేంతగా!

చివరికి మహమ్మద్ mossadeghను హత్య చేయించాలని ప్లాన్ చేసి విఫలం అయ్యింది బ్రిటన్.

*********

బ్రిటన్ చివరికి అమెరికా సహాయం కోరింది!

అమెరికన్ CIA $1 మిలియన్ డాలర్లు కేటాయించింది ఇరాన్ ప్రధానమంత్రి మహమ్మద్ మోస్సాదేగ్ ను పదవి నుండి దించడానికి.

1 మిలియన్ డాలర్లు అంటే ఇరాన్ కరెన్సీ లో 4250 కోట్ల రియాల్స్‌తో సమానం!

*********

4. CIA ప్లాన్ ఏమిటంటే ముందు ఇరాన్ పార్లమెంట్ సభ్యులు ఎవరెవరు డబ్బుకి లొంగుతారో సర్వే చేయాలి.

5. ఇరాన్ లో జర్నలిస్ట్స్, ఎడిటర్స్, చిన్నా పెద్దా ముస్లిం మత గురువులు డబ్బుకి లొంగుతారో లిస్ట్ ప్రిపేర్ చేయాలి.

6. చాలా త్వరగానే అవినీతి పరుల లిస్ట్ %జ%ూ% కి వచ్చింది.

********

CIA ప్లాన్ ఆపఆఫ్ యాక్షన్!

CIA 631 కోట్ల రీయాల్స్‌ను ఇరాన్‌లోని పార్లమెంట్ సభ్యులకు, జర్నలిస్టులకు, ఎడిటర్స్‌కి, మత గురువులకి పంచింది!

ప్రార్ధనల కోసం మసీదులకు వచ్చే వారికి ముల్లాలు మహమ్మద్ మోస్సాదేగ్ ఇస్లాం వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడు అంటూ విష ప్రచారం చేశారు.

జర్నలిస్టుల, ఎడిటర్ల శక్తి కొద్దీ మహమ్మద్ మోస్సాదేగ్ మీద వ్యతిరేక కథనాలు వండి వార్చారు.

ఇరాన్ లోని పత్రికలు మహమ్మద్ మోస్సదేగ్ మీద వ్యతిరేక కథనాలను ఉటంకిస్తూ ప్రపంచదేశాల పత్రికలూ అదే బాట పట్టాయి.

ఇదే అదనుగా న్యూయార్క్ టైమ్స్ పత్రిక ఒక కథనం ప్రచురిస్తూ మహమ్మద్ 'డిక్టేటర్ ' అని పేర్కొంది!

ఇరాన్‌లోని ప్రతిపక్షం మహమ్మద్‌ను స్వలింగ సంపర్కుడు అని ఆరోపించింది.

ఇలా అన్ని వైపుల నుండి దాడి మొదలయ్యి అది పీక్ స్టేజ్ కి రాగానే, మరింత డబ్బుని వెదజల్లి 5 వేల మందితో ఇరాన్ పార్లమెంట్ వైపు ఒక నకిలీ మార్చ్‌ను నిర్వహించింది CIA.

********

అమెరికా, బ్రిటన్‌లు తన మీద కుట్ర చేస్తున్నాయని తెలుసుకున్న మహమ్మద్ మోస్సదేగ్ ఇరాన్ పార్లమెంట్ ను రద్దు చేశారు.

అమెరికా చివరి అస్త్రంగా ఇరాన్ రాజు షా మీద ఒత్తిడి తెచ్చి మహమ్మద్ మోస్సదేగ్ ను హౌస్ అరెస్ట్ చేయించింది.

విచారణ పేరుతో మహమ్మద్ మోస్సదేగ్ చనిపోయే వరకూ గృహ నిర్బంధంలోనే ఉన్నాడు.

********

మహమ్మద్ మోస్సాదెగ్ గృహ నిర్బంధంలో ఉన్న సమయం లోనే ఇరాన్ క్రూడ్ ఆయిల్‌ను 40o40 నిష్పత్తి ప్రాతిపదికన, అమెరికా బ్రిటన్‌లు పంచుకున్నాయి ఇరాన్ రాజు షా తోడ్పాటుతో మిగిలిన 20 శాతం ఆయిల్‌ను యూరోపు దేశాలకి ఎగుమతి చేసింది ఇరాన్!

Mission accomplished!

*******

మహమ్మద్ మోస్సాదెగ్ ప్రధానిగా కొనసాగి ఉంటే 1955 కల్లా పూర్తి స్థాయి ప్రజాస్వామ్య దేశం గా అవతరించి ఉండేది!

అంటే ఇరాన్ రాచరిక వ్యవస్థ అంతం అయి ఉండేది!

అమెరికా ఏ ముస్లిం మత పెద్దలని మహమ్మద్ మోస్సాదెగ్ ను పదవి నుండి దించడానికి వాడుకున్నదో , అదే మత వ్యవస్థ 1978లో ఆయుతొల్లా ఖోమైనీ రూపంలో మత విప్లవం పేరుతో ఇరాన్ ను మత రాజ్యంగా మార్చేసింది!

అదే ఆయుతోల్లా ఖోమేనీ అధ్వర్యంలో, టెహ్రాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయం ను ముట్టడించి అందులో ఉన్న అమెరికన్ ప్రజలని బందీలుగా చేసి ఒక ఆట ఆడుకుంటున్నాడు.

********

ఇంతకీ మహమ్మద్ మోస్సాదెగ్ చేసిన నేరం ఏమిటి?

తన దేశ సంపద ను కాపాడే ప్రయత్నంలో భాగంగా, తన దేశ పారిశ్రామిక సంస్థలు ఆయిల్ పరిశ్రమ ను సొంతం చేసుకొని లాభాలు బ్రిటీష్ పెట్రోలియం కార్పొరేషన్‌కి వెళ్లకూడదు అని భావించడమే!

*********

ఇంతకీ ఈ విషయంలో ఎవరు విలన్లు?

ఇరాన్ లోని జర్నలిస్టులు, ఎడిటర్లు, ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులు, మత పెద్దలు, డబ్బుకి లొంగిపోయి ఫేక్ ఆందోళనకు దిగిన కొద్దిపాటి ప్రజలు.

********

మీకు ఏమన్నా పోలికలు కనపడుతున్నాయి అంటే మీకు అర్థమయినట్లె!

కొద్దిపాటి వ్యక్తులతో ఒక దేశాన్ని ఎలా నాశనం చేయవచ్చో మహమ్మద్ మోస్సాదెగ్ ఉదంతం తెలియచేస్తున్నది.

1951 కి 2024 కి మధ్య సమాచార సాంకేతిక పరిజ్ఞానం విషయంలో చాలా మార్పు ఉండడం వల్ల 10 ఏళ్లు పట్టింది మోడీజీ ను ఇబ్బంది పెట్టడానికి!

అయినా ఇప్పటికిప్పుడు వచ్చిన ప్రమాదం ఏమీ లేదు!

సామాన్య ప్రజలకు ఇవేవీ తెలియవు, అర్థం కావు.

మెయిన్ స్ట్రీమ్ మీడియా కి దేశం కోసం పనిచేసే ఉద్దేశ్యం మొదటి నుండి లేదు. ఇక ముందు ఉంటుంది అని అనుకోవడం మన అవివేకం!

చేయాల్సిందల్లా మనం మోడీని ఎప్పటిలాగానే బలంగా విశ్వసిస్తూ ఆయన కి మద్దతుగా ఉండాలి.

అభిమన్యుడు మరణించగానే భారత యుద్ధం ముగిసి పోలేదు!

జైహింద్.

**- విశ్వేశ్వర ప్రసాద్**

7

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 06, జూన్ 2024

# వైసీపీని ఉత్తరాంధ్ర ఊడ్చేసింది

ఇది ఊహకు అందని ఫలితం. ఇది కలలో సైతం ఊహించని పతనం. వైసీపీ గురించి చెప్పాలంటే ఈ రెండు మాటలే వాడాలి. ఉత్తరాంధ్రలో వైసీపీకి



రెండంటే రెండు సీట్లు మాత్రమే జనాలు ఇచ్చారు. గుడ్డిలో మెల్ల అన్నట్లుగా అరకు ఎంపీ సీటు దక్కింది. ఉత్తరాంధ్రలో వైసీపీ 2019 ఎన్నికల్లో మొత్తం 34 అసెంబ్లీ సీట్లకు గానూ 28ని గెలుచుకుని సత్తా చాటింది. అది అప్పటిదాకా ఏ రాజకీయ పార్టీకి దక్కని రికార్డు.

ఇపుడు కూడా రెండు సీట్ల గెలుచుకుని మరో రికార్డు వైసీపీ సృష్టించింది. ఇది కూడా ఏ రాజకీయ పార్టీకీ అందని రికార్డే. కనీసం 2019 లో మాదిరిగా అయినా జిల్లాకు మూడు వంతున తొమ్మిది సీట్లను అయినా వైసీపీ గెలుచుకోలేకపోయింది. ఆ రెండూ కూడా పాడేరు, అరకు. ఈ సీట్లు వైసీపీకి 2014 నుంచి వస్తున్నాయి. ఎవరు ఏమి చేసినా ఎంతలా హ్యాండ్ ఇచ్చినా అరకు పాడేరు మాత్రం వైసీపీకి అండగా నిలబడి ఆ మాత్రం పరువు కాపాడాయని అంటున్నారు.

అలాగే అరకు ఎంపీ సీటుని వరసగా గెలుచుకోవడం మూడోసారి. అలా ఈ మూడు చోట్లా హ్యాట్రిక్ విజయం వైసీపీకి దక్కింది అని సంబరపడాలో లేక మొత్తానికి మొత్తం ఉత్తరాంధ్రా ఊడ్చిపెట్టుకుని పోయిందని చింతించాలో అర్ధం కాని పరిస్థితి అని అంటున్నారు. గత ఎన్నికల్లో విజయనగరం జిల్లాలో మొత్తం తొమ్మిది అసెంబ్లీ సీట్లను స్వీప్ చేసి పారేసిన వైసీపీ ఈసారి ఆ క్రెడిట్ ని కూటమికి ఇచ్చింది.

అలాగే శ్రీకాకుళంలో ఉన్న పది సీట్లకు ఎనిమిదింటిని గెలిచి టీడీపీ కంచుకోటలో పాగా వేశామన్న ఆనందాన్ని అయిదేళ్ళకే ఆవిరి చేసుకుని ఆ జిల్లానూ స్వీప్ చేసే చాన్స్ అదనంగా ఇచ్చింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్న పదిహేను అసెంబ్లీ సీట్లలో మాత్రం రెండు వదిలేసి 13 సీట్లనూ అప్పగించేసింది. విశాఖ సిటీ అలాగే రూరల్ జిల్లాలు అన్న తేడా లేకుండా అన్ని చోట్లా వైసీపీ ఘోర పరాజయం మూటకట్టు కుంది. అలాగే ఉత్తరాంధ్రలో అయిందింట నాలుగు ఎంపీ సీట్లను కూడా వైసీపీ కోల్పోయింది. గతసారి నాలుగు గెలిస్తే ఈసారి ఒక్కటే దక్కింది.

- రవి



# అహంకారికి అసలైన గుణపాఠం

ప్రజాస్వామ్యంలో నెగ్గిన తర్వాత, కళ్ళు నెత్తి మీదకు తెచ్చుకుని...,ఇక మేమే శాశ్వతం.. ఇక మేమే ఎప్పటికీ పాల"కులం"..అనే దరిద్రులకు, కనువిప్పు ఈ ఎలక్షన్స్. జనాల దేముంది.. బటన్ నొక్కితే.. నాలుగు డబ్బులు పారేస్తే.. అలా పడి ఉంటారు..

అభివృద్ధి లేకపోయినా..అప్పుల ఊబిలో
రాష్ట్రాన్ని ముంచేసినా..ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టేసినా..
ఉక్కు కర్మాగారం విషయంలో నోరెత్తకపోయినా..
చివరికి లాండ్ టైట్లింగ్యాక్ట్ తో వారి ఆస్తులే దోచేసినా..

ఓట్లు వేసేస్తారు..
ఇంకో అయిదేళ్లు మనమే..
మళ్లీ ఇదే రీతి..
ఇలాగే దోపిడీ..

ఇలా విర్రవీగిపోయిన పార్టీ
ఇప్పుడు చీటీ చిరిగిపోయి
అలో లక్ష్మణా అంటూ
గుండెలు బాదుకుంటోంది..

అయిదేళ్ల క్రితం కనీవినీ
ఎరుగని ఆధిక్యతతో
అందలం ఎక్కిన వైసిపి
ఇంతలోనే అంతకంటే ఘోరమైన పరాజయాన్ని చవిచూసింది.

ఈ మార్పుకి కారణం ఏంటి?

పేర్ని..కొడాలి నానీల నోటి దురుసు..
వారు అంత విచ్చలవిడిగా
మాట్లాడుతుంటే ఆపకుండా
చిరునవ్వులు చిందించిన
అధినేత వైఖరి..

జనం డబ్బు జనానికే పంచుతూ దానకర్ణుడిలా ఫోజులు కొట్టిన వైనం..
ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడ భూములు ఆక్రమించుకున్న విధానం..
ముఖ్యమంత్రి ఏకపక్ష నిర్ణయాలు..
ఎవరినీ లెక్క చేయని ఆభిజాత్యం..
తల్లిని..చెల్లెళ్లను కూడా
పక్కన పెట్టేసిన కఠినత్వం..
బాబాయి హత్య ఉదంతంలో
వ్యవహరించిన తీరు..
ఎన్నని చెప్పాలి..
ఏవని ఎత్తి చూపాలి..

రాజధాని వ్యవహారం..
విశాఖలో ఆక్రమణలు..
విజయసాయిరెడ్డి పెత్తనం..
విపక్ష నాయకులపై
కక్ష సాధింపులు..

ప్రాజెక్టులు లేవు..
పరిశ్రమలు రావు..
ఉద్యోగాల ఊసే లేదు..
ప్రభుత్వ ఉద్యోగులకు జరిగిన అవమానాలు..
జీతాలు అందని
దుర్భర క్షోభ!

సలహాదారుల గోల..
కేవలం తన భజనకు..
తన తప్పులను ఒప్పులుగా చూపేందుకు మాత్రమే వారిపై
కోట్ల రూపాయల వ్యయం..
సాక్షి టివి..పేపర్ తప్పుడు కథనాలు..

అంతిమంగా..
పవన్ కళ్యాణ్ దీక్ష..
ఆయన పట్టుదల..
ఆయన పంతం..
జగన్ వ్యతిరేక ఓట్లు చీలకూడదన్న నిబద్ధత..
ఆయన్ను విశాఖ విమానాశ్రయంలో అడ్డుకున్న
నిరంకుశ ధోరణి..
ప్యాకేజీ స్టార్ అంటూ కుత్సిత బుద్ధితో సాగించిన ప్రచారాలు..

చంద్రబాబు అరెస్టు..

ఫలించని రాయి దెబ్బ వ్యూహం..
పోలీసుల జులుం..

ఇంకా ఎన్ని చెప్పాలి...
చరిత్రలో ఎందరు
నియంతలు కూలిపోలేదు?

పురాణాల నుంచి చరిత్రల వరకు విన్నాం..
ఇప్పుడు కళ్ళారా చూసాం.

మన తరంలో ఒక నియ%శీ%తకు
గుణపాఠం నేర్పిన అఖండ
జనసమూహంలో మనమూ ఉన్నాం..

ఆయన బటన్ నొక్కుడు అహంకారానికి
మన బటన్ నొక్కుడు
ప్రజాస్వామ్యంతో బదులు చెప్పాం..

పథకాలు ఇచ్చేస్తే..
డబ్బులు పడేస్తే..
ప్రజలు నోరు ముస్తారని
అనుకునే దుర్మార్గపు నాయకుల ఆటలు ఇక సాగవని,
పాలన సాగిపోదని..

ఆంధ్రప్రదేశ్ ప్రజలు
దేశం మొత్తానికి
వేలెత్తి చూపారు.
ఎలుగెత్తి చాటారు..

చేయెత్తి జైకొట్టు తెలుగోడికి..
ప్రతి ఆంధ్రుడికి..

- ఏ.బాబు








# వీరి సం'గతే'మిటి?

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఐదేళ్ల జగన్ పాలనలో తమను పనిగట్టుకుని వేటాడి, వేధించిన కొందరు ఐపిఎస్ అధికారుల సంగతి తేల్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. తాజాగా సీఎం చంద్రబాబునాయుడును కలిసిన టీడీపీ సీనియర్ల బృందం.. ఆ మేరకు చర్యలు తీసుకోవలసిన అధికారుల జాబితాను సమర్పించినట్లు తెలుస్తోంది. వారిపై చర్యలు తీసుకోకపోతే క్యాడర్, లీడర్ల ఆత్మస్థైర్యం-ఆత్మగౌరవం దెబ్బతింటాని బాబుకు స్పష్టం చేసినట్లు సమాచారం. దానికి సానుకూలంగా స్పందించిన చంద్రబాబునాయుడు.. మిగిలిన వారిని వివిధ కారణాల వల్ల వదిలిపెట్టినప్పటికీ.. పార్టీ నాయకులను అకారణంగా వేధించిన వారి పట్ల మాత్రం, కఠినంగానే వ్యవహరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే వారికి ఎలాంటి ఎన్ఓసీలు ఇవ్వవద్దని స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

మాజీ డీజీపీ క సిరెడ్డి రాజేంద్రనాధ్‌రెడ్డి, ఇంటలిజన్స్ మాజీ చీఫ్ పీఎస్సార్ ఆంజనేయులుతోపాటు సీఐడీ మాజీ చీఫ్ పివి సునీల్, తాజా చీఫ్ సంజయ్, కాంతిరాణా తాతా, వర్మ, విజయారావు, విశాల్ గున్నీ, అమ్మిరెడ్డి, పాలరెడ్డి, జాషువా, రవిశంకర్‌రెడ్డి, విషాంత్‌రెడ్డిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించనుంది. వీరిలో 30 సంవత్సరాల సర్వీసు దాటిన వారిని గుర్తించి, ప్రభుత్వానికి ఉన్న విచక్షణాధికారం మేరకు వారి సేవలను సమీక్షించి, సర్వీసు నుంచి తొలగించేందుకు సైతం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా రాజేంద్రనాధ్‌రెడ్డి, పీఎస్సార్, సంజయ్, సునీల్ ఉన్నట్లు చెబుతున్నారు. తొలుత వీరికి పోస్టింగులు ఇవ్వకుండా జీఏడీలో రిపోర్టు చేయాలన్న ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

కాగా జగన్ హయాంలో హద్దుదాటి వ్యవహరించి, 'జగన్ దళం నాయకుడి'గా విమర్శలు ఎదుర్కొన్న, రఘురామిరెడ్డి వీరందరికంటే తీవ్రమైన సమస్యలు ఎదుర్కొనే అవకాశం కనిపిస్తోంది. చంద్రబాబును నంద్యాలలో అరెస్టు చేసినప్పటి నుంచీ.. ఎన్నికలు ముగిసేవరకూ టీడీపీ నేతలే లక్ష్యంగా వేధించిన రఘురామిరెడ్డిపై, క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. ఈయన మోతాదుకు మించి జగన్‌కు విధేయత ప్రదర్శించడంతోపాటు, టీడీపీ నేతలను వేధించి జగన్ కళ్లలో ఆనందం కోసం పనిచేశారని, టీడీపీ సీనియర్లు ఆగ్రహంతో రగిలిపోతున్నారు.

ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా రఘురామిరెడ్డి.. టీడీపీ అధినేత చంద్రబాబును వెన్నాడిన వైనంపై, అటు బాబు కూడా సీరియస్‌గా ఉన్నారట. ఎన్నికలు ముగిసిన తర్వాత చంద్రబాబు కుటుంబం విదేశీ పర్యటన కోసం, రాత్రి వేళ హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లింది. అయితే ఎయిర్‌పోర్టు అధికారులు చంద్రబాబును నిలిపివేయడంతో, ఆయన ఖంగుతినవలసి వచ్చింది. కారణాలు ఆరా తీయగా.. రఘురామిరెడ్డి తన పేరు-ఫోన్ నెంబరుతోనే, చంద్రబాబుకు రెడ్‌కార్నర్ నోటీసు జారీ చేసినట్లు తేలింది. అంటే చంద్రబాబునాయుడు ఎయిర్‌పోర్టుకు వస్తే, అరెస్టు చేసి తనకు ఫోన్ చేయాలన్నది ఆ సందేశ సారాంశం.

దానితో అగ్గిరాముడైన చంద్రబాబు అక్కడి నుంచే డీజీపీ హరీష్‌గుప్తాకు ఫోన్ చేసి, ఆగ్రహం వ్యక్తం చేశారు. దానితో క్షమాపణ కోరిన డీజీపీ, ఆ అర్ధరాత్రి వేళ రఘురామిరెడ్డికి ఫోన్ చేసి కన్నెర్ర చేశారట. దానికి తత్తరపడిన రఘురామిరెడ్డి స్వయంగా ఎయిర్‌పోర్టు అధికారులకు ఫోన్ చేసి, 'రెడ్‌కార్నర్ నోటీరు విత్‌డ్రా చేస్తున్న కాపీ రేపు పంపిస్తాను. చంద్రబాబును పంపించండి' అని చెప్పడంతో, అధికారులు చంద్రబాబును అనుమతించారు.

ఈ ఘటన ఇప్పటికీ చాలామందికి తెలియదు. అయితే వైసీపీ అధికార సాక్షి పత్రికలో మాత్రం.. చంద్రబాబునాయుడు అనుమతి లేకుండానే విదేశాలకు వెళ్లారన్న కథనం రాసింది. అసలు అంత అర్ధరాత్రి వేళ, సాక్షికి ఆ సమాచారం ఎవరు ఇచ్చారని ఆరా తీస్తే.. అది కూడా ఆయన పనేనని తేలిందట.


ఇక జెసి ప్రభాకర్‌రెడ్డిని వేధించిన వ్యవహారం వెనుక పీఎస్సార్ ఉన్నారని, పోలింగు సమయంలో ఆయనతోపాటు రాజేంద్రనాధ్‌రెడ్డి ఎస్పీలకు ఆదేశాలిచ్చారన్న ఆగ్రహం టీడీపీలో ఉంది. వీరిద్దరూ ఎస్పీలు, డీఎస్పీలకు ఫోన్లు చేసి, వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తున్నందున తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హెచ్చరించినట్లు టీడీపీ ఆఫీసుకు ఎన్నికల సమయంలో ఫిర్యాదులు వచ్చాయి.

ఇక ఎంపి రఘురామకృష్ణంరాజును కస్టడీలో హింసించిన ఆధారాలున్నందున, సీఐడీ సునీల్‌పై శాఖాపరమైన చర్యలకు ఆదేశించవచ్చంటున్నారు. ఆ మేరకు రాజు గతంలో సునీల్‌పై చేసిన ఫిర్యాదు మేరకు ఆయనపై విచారణ జరపవచ్చంటున్నారు. ఎన్నికల సమయంలో ఓవరాక్షన్ చేసి, ఐపిఎస్ అధికారులసంఘం పేరుతో మీడియా-కూటమిపై విమర్శలు చేసిన, విజయవాడ మాజీ సీపీ కాంతిరాణాతాతాపైనా చర్యలు తప్పవంటున్నారు. ఇక ఏపీపీఎస్సీ అవకతవకలకు సంబంధించి నాటి కార్యదర్శి పీఎస్సార్, చైర్మన్ గౌతం సవాంగ్‌పైనా విచారణ తప్పదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

తిరుపతిలో చెవిరెడ్డి ఆదేశాలు పాటించడంతోపాటు, దొంగఓటర్ల నమోదుపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన పరమేశ్వర్‌రెడ్డి.. పార్టీ ఆఫీసుపై వైసీపీ గూండాలు దాడి చేసి ధ్వంసం చేసినప్పటికీ, అలాంటిదేమీ జరగలేదని చెప్పిన ఐజి వర్మకూ తిప్పలు తప్పకపోవచ్చని టీడీపీతో పాటు, అటు పోలీసు వర్గాల్లోనూ చర్చ జరుగుతోంది. ఇక టీడీపీ నేతల ఫోన్ ట్యాపింగ్ చేసిన ముగ్గురు అధికారులపైనా చర్యలు తప్పకపోవచ్చం టున్నారు.

కాగా అధికారం మారినందున తమపై చర్యలు తప్పవన్న భయంతో, ఇతర రాష్ట్రాలకు డెప్యుటేషన్‌పై వెళ్లేందుకు ప్రయత్నించకుండా ఉండేందుకు.. ఎవరికీ ఎన్ఓసీ ఇవ్వవద్దని, ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఆ ంరకు సీఎస్‌కు స్పష్టమైన ఆదే శాలిచ్చినట్లు తెలుస్తోంది. చంద్రబాబు సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత, వీరిలో పలువురిపై క్రమశిక్షణ చర్యలతోపాటు, మరికొందరిపై విచారణ కూడా జరపనున్నారు.






జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 06, జూన్ 2024

## హరోం హర యాక్షన్‌తో పాటు హై ఎమోషన్స్ వున్న మ్యాసీవ్ ఎంటర్‌టైనర్ మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్

హీరో సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర'. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్



జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి. టీజర్, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ హైప్ క్రియేట్ చేశాయి. జూన్ 14న హరోం హర గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ విలేకరుల సమావేశంలో మూవీ విశేషాలని పంచుకున్నారు.

**ఇప్పటివరకూ చాలా లవ్ స్టోరీస్ చేశారు కదా.. హరోం హర లాంటి యాక్షన్ సినిమా చేయడం ఎలా అనిపించింది ?**

ఇన్ని రోజులు చేసిన మూవీస్ లో ఇలాంటి కైండ్ ఆఫ్ కలర్ రాలేదు. ఆర్ఎక్స్ 100 లో కూడా రా రస్టిక్ కలర్ వుంటుంది. అయితే ఇంత హార్డ్ కోర్ యాక్షన్ డ్రివెన్ వున్న మూవీ చేయడం ఇదే ఫస్ట్ టైం. ఇదే నా స్ట్రెంత్. హరోం హర లో యాక్షన్ తో పాటు కోర్ ఎమోషన్స్ వుంటాయి. ఎమోషనల్ మ్యూజిక్ చేయడానికి కూడా స్కోప్ దొరికింది. మంచి విజువల్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే చాలా పెక్యులర్ జోనర్ ఇది . సౌండ్ పంచ్ ఆడియన్స్ కి మంచి థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. చాలా గూస్ బంప్స్ మూమెంట్స్ వుంటాయి.

**ఈ కథ మీ దగ్గరికి రావడానికి కారణం ?**

డైరెక్టర్ జ్ఞానసాగర్ ద్వారక సేహరి టైం నుంచి పరిచయం. నా మీద కోర్ లెవెల్ ట్రస్ట్ పెట్టారు. మా మధ్య మంచి వేవ్ లెంత్ కుదిరింది.

**ఈ సినిమాకి మీరు చేసిన రీసెర్చ్, ఎక్స్పరిమెంట్ ఏమిటి ?**

1989లో జరిగే కథ ఇది. ఇప్పుడున్న యూత్ కు అప్పుడున్న ఓ జీవితాన్ని ప్రజెంట్ చేస్తున్నారు డైరెక్టర్. ఆ రెట్రో కల్చర్ ని ఇన్ కార్పరేట్ చేస్తూ మ్యాసీ అటెంప్ట్ ఇందులో చేశాం. డెఫినెట్లీ ఇది రఫ్ జాబ్. అయితే నాకు మొదటి నుంచి ఛాలెంజస్ ఇష్టం. దీన్ని కూడా ఒక ఛాలెంజ్ తీసుకొని చేశాను. నాకు రెట్రో జోనర్ ఇష్టం. ఆడియన్స్ థియేటర్స్ లో చాలా ఎంజాయ్ చేశారు. సినిమా మేము అనుకున్నట్లు వచ్చింది. సుధీర్ బాబు గారు, డైరెక్టర్, అందరూ చాలా హ్యాపీగా వున్నారు. ఇందులో విజువల్ చాలా గ్రాండ్ గా వుంటుంది. విజువల్ కి తగ్గట్టే మ్యూజిక్ కూడా చాలా గ్రాండియర్ గా చేయడం జరిగింది. సౌండ్ డిజైన్ అద్భుతంగా వుంటుంది.

**ఇందులో మీకు ఛాలెంజింగ్‌గా అనిపించిన ఎలిమెంట్ ఏమిటి ?**

కొత్తగా మ్యాసీవ్ గా చేయాలని ముందే డిసైడ్ అయ్యాం. సౌత్ ఇండియన్ నాటు కలర్ ని స్టయిలీష్ డ్రివెన్ గా పట్టుకెళ్ళడం ఛాలెంజింగ్ గా అనిపించింది. ఇందులో హెవీ యాక్షన్ సీక్వెన్స్ లతో పాటు ఎమోషన్స్ కూడా వున్నాయి. అది కూడా అగ్రెసివ్ గా వుంటుంది. ఈ రెండిటి మధ్య ట్రాన్సిషన్ చూపించడం ఛాలెంజింగ్‌గా అనిపించింది.

## జూన్ 10న కల్కి 2898 ఎడి ట్రైలర్



ది వెయిట్ ఈజ్ ఫైనల్లీ ఓవర్! అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె & దిశా పటానీ నటించిన సైన్స్ ఫిక్షన్ మాగ్నమ్ ఓపస్ 'కల్కి 2898 ఎడి' ట్రైలర్ 10 జూన్ 2024న రిలీజ్ కానుంది. అమెజాన్ ప్రైమ్‌లో & బుజ్జి & భైరవ ప్రిల్యూడ్ విడుదలైన తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులుఈ ఫ్యూచరిస్టిక్ ఎక్స్‌ట్రావగంజా ట్రైలర్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ట్రైలర్ లాంచ్‌ను అనౌన్స్ చేస్తూ, సినిమా అఫీషియల్ హ్యాండిల్ ఈ న్యూస్ ని షేర్ చేసింది. ఏ న్యూ వరల్డ్ అవైట్స్ ట్రైలర్ రిలీజ్ డేట్ ని కొత్త పోస్టర్‌తో అనౌన్స్ చేశారు. పోస్టర్ లో మనం భైరవను చూడవచ్చు.

ప్రభాస్ పర్వత శిఖరంపై నిలబడి ఆకాశం వైపు చూస్తూ కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. పోస్టర్ పై రాసిన క్యాప్షన్ మరింత క్యురియాసిటీని పెంచింది.

విజనరీ ఫిల్మ్ మేకర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో విజువల్ వండర్ గా రూపొందిన 'కల్కి 2898 ఎడి'లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశా పటానీ సహా ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. ఈ మూవీ అద్భుతమైన కథాంశం, హై ప్రొడక్షన్ వాల్యూస్ తో ఇండియన్, ఇంటర్ నేషనల్ మార్కెట్లలో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది.

## బ్యాడ్ బాయ్స్‌కి దర్శకత్వం వహించడం అనేది ఆదిల్ & బిలాల్‌ల కల

అత్యంత జనాదరణ పొందిన యాక్షన్-కామెడీ ఫ్రాంచైజీలలో ఒకటైన బ్యాడ్ బాయ్స్, ప్రపంచవ్యాప్తంగా అభిమానులకు నాల్గవ విడత, బ్యాడ్ బాయ్స్: రైడ్ ఆర్ డై, థియేట్రికల్ విడుదలకు సిద్ధంగా ఉన్నందున జరుపుకోవడానికి పెద్ద కారణాన్ని అందించింది. నాలుగు రెట్లు యాక్షన్ మరియు నాలుగు రెట్లు వినోదాన్ని వాగ్దానం చేస్తూ, ఈ చిత్రం జూన్ 6వ తేదీన భారతదేశంలో ఒక రోజు ముందుగా విడుదల కావడంతో భారతీయ అభిమానులు ఆనందించవచ్చు. బ్యాడ్ బాయ్స్ ఫర్ లైఫ్‌కి దర్శకత్వం వహించి, విమర్శకులు మరియు ప్రేక్షకుల నుండి ఫ్రాంచైజ్ యొక్క ఉత్తమ సమీక్షలను పొందడం ద్వారా ఆదిల్ & బిలాల్ తిరిగి చలనచిత్ర నాయకత్వానికి తిరిగి వచ్చారు. "మేము 19 సంవత్సరాల వయస్సులో బ్రస్సెల్స్‌లో ఫిల్మ్ స్కూల్‌లో చదువుతున్నప్పుడు, మేము ఒక రోజు హాలీవుడ్‌లో భాగం కావాలని కలలు కన్నాము మరియు ఒక రోజు హాలీవుడ్‌కు వెళ్ళే అవకాశం లభిస్తే, మేము ఎప్పుడూ చమత్కరిస్తాము. ఒక బ్యాడ్ బాయ్స్ మూవీ-ఎ బ్యాడ్ బాయ్స్ 3" అని బిలాల్ నవ్వాడు. "కానీ స్పష్టంగా, మేము జెర్రీ మరియు విల్‌లను అడిగే వరకు ఇది జరుగుతుందని మేము ఎప్పుడూ నమ్మలేదు. మరియు మేము ఇంకా మనల్ని మనం పించ్ చేస్తున్నాము. మేము అభిమానులం, కాబట్టి ఇది ఇప్పటికీ చాలా అధివాస్తవిక అనుభూతి."





## "ధూం ధాం" ఫస్ట్ సింగిల్

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. "ధూం ధాం" సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "ధూం ధాం" సినిమా నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్ 'మల్లెపూల టాక్సీ..' రిలీజ్ చేశారు. మల్లెపూల టాక్సీ పాటకు సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా..గోపీ సుందర్ క్యాచీ బీట్ తో కంపోజ్ చేశారు. గాయని మంగ్లీ ఈ పాటను ఎనర్జిటిక్ గా పాడటమే కాదు లిరికల్ వీడియోలో స్టెప్స్ వేసి ఆకట్టుకుంది. పెళ్లి నేపథ్యంగా ఈ పాటను కలర్ ఫుల్ గా పిక్చరైజ్ చేశారు. 'నూటొక్క జిల్లాల అందగాడే మా ఇంటి పిల్లకు నచ్చినాడే...ఎన్నెల్లో ముంచిన చందురుడే మా పిల్ల కోసమే పుట్టినాడే..బుగ్గ చుక్క పెట్టుకున్న అందాల చందాల బంతిరెక్క ఎరికోరి సరైనోడినే ఎంచుకున్నాదే ఎంచక్కా.. పెండ్లి పిల్ల, పిల్లగాడి జోడి అదిరెనే...ఈ ఇద్దరి జంట చూసినోళ్ల కళ్లు చెదిరెనే..నువ్వు మల్లెపూల టాక్సీ తేరే మల్లేశా..పిల్లదాన్ని అత్తింటికి తీసుకపోరా మల్లేశా..' అంటూ సాగుతుందీ పాట.

## ఎమోషనల్ యాక్షన్ మూవీ నేను ఇప్పటిదాకా చేయలేదు "సత్యభామ"

రెండు దశాబ్దాల కెరీర్ లో స్టార్ హీరోలకు జంటగా ఎన్నో సక్సెస్ ఫుల్ సినిమాలు చేసింది స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్. సౌత్ ఇండస్ట్రీతో పాటు హిందీలోనూ నటించి పేరు తెచ్చుకుంది. 60 సినిమాల్లో వైవిధ్యమైన క్యారెక్టర్స్ తో నటించి 'క్వీన్ ఆఫ్ మాసెస్' గా ప్రేక్షకుల అభిమానం పొందిన కాజల్...ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ లాంటి కెరీర్ ను మొదలుపెట్టింది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్‌లో "సత్యభామ"గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

ఈ చిత్రంలో నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషించారు. అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. ఈ నెల 7న "సత్యభామ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్ తో పాటు తన కెరీర్ విశేషాలు తెలిపింది కాజల్ అగర్వాల్. "సత్యభామ" మూవీ నా పర్సనల్ లైఫ్ తోనూ రిలేట్ చేసుకోవచ్చు. ఈ చిత్రంలో నా క్యారెక్టర్ లా ..నిజ జీవితంలో నేనూ సమాజంలో ఏదైనా జరిగితే స్పందిస్తుంటా. బయటకు వచ్చి ర్యాలీలు చేయకున్నా..

ఆ ఘటన గురించి ఆలోచనలు వస్తూనే ఉంటాయి. డిస్టర్బ్ చేస్తుంటాయి. అందరిలాగే సొసైటీలో జరిగేవాటి గురించి నాకూ కొన్ని వ్యక్తిగతమైన అభిప్రాయాలు ఉంటాయి. నేను ఇప్పటివరకు ఎన్నో క్యారెక్టర్స్ చేశాను గానీ సత్యభామ సినిమా లాంటి ఎమోషనల్ మూవీ చేయడం ఇదే తొలిసారి. ఇందులో యాక్షన్ పార్ట్ కూడా చేశాను. ఈ చిత్రంలో నటిస్తుంటే ఇప్పటిదాకా ఫీల్ కాని కొన్ని ఎమోషన్స్ అనుభూతిచెందాను. అవన్నీ మీకూ రియలిస్టిక్ గా అనిపిస్తాయి. నన్ను చాలాకాలం టాలీవుడ్ చందమామ అని పిలిచేవారు. ఇప్పుడు సత్యభామ అని పిలిచినా సంతోషిస్తాను. నాకు రెండూ కావాలి. చందమామ బ్యూటిఫుల్ నేమ్, సత్యభామ పవర్ ఫుల్ నేమ్. నాకు రెండూ ఇష్టమే. ఈ కథ చెప్పినప్పుడు ఇన్ స్టంట్ గా ఓకే చెప్పాను. అంతలా నచ్చిందీ స్టోరి. శశికిరణ్ మంచి డైరెక్టర్. ఆయన సినిమాలు చూశాను. ఈ సినిమాకు డైరెక్షన్ ఎందుకు చేయడం లేదని శశిని అడిగాను. ఆయన తను ఈ మూవీకి స్క్రీన్ ప్లే ఇస్తూ ప్రెజెంటర్ గా ఉంటున్నానని చెప్పారు. మనం ఎప్పుడూ ఒకే పనిచేయనక్కర్లేదు. డిఫరెంట్ జాబ్స్ ఎక్స్ ప్లోర్ చేయాలి. శశి తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించా. ఆయన ఈ ప్రాజెక్ట్ ను అన్ని విధాలా బాగా వచ్చేలా చూసుకున్నారు. దర్శకుడు సుమన్ చిక్కాల ఫస్ట్ టైమ్ డైరెక్షన్ చేస్తున్నా..ఎంతో కన్విక్షన్ తో వర్క్ చేశారు. ఆయనకు చాలా క్లారిటీ ఉంది. తను అనుకున్న స్క్రిప్ట్ అనుకున్నట్లు రూపొందించాడు. సుమన్ చిక్కాలతో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. మా ప్రొడ్యూసర్స్ కొత్త వాళ్లైనా తమ ఫస్ట్ మూవీని ఓ బేబిని చూసుకున్నట్లు చూసుకున్నారు. ప్రతి రోజూ సెట్ లో ఉంటూ అన్ని విషయాల్లో ఇన్వాల్వ్ అయ్యేవారు. తొలి సినిమాను ఎంతో జాగ్రత్తగా ప్రొడ్యూస్ చేశారు. ఈ టీమ్ తో నాకు మంచి వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ దక్కింది. అందుకే అవురమ్ ఆర్ట్స్ నా సొంత బ్యానర్ అని చెప్పా. సినిమాలో పోలీస్ గెటప్ లో కనిపించా. అయితే అది సీరియస్ నెస్ ఉన్న రోల్ కాదు. సత్యభామలో మాత్రం ఎమోషన్, యాక్షన్ ఉన్న పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపిస్తా. పోలీస్ రోల్స్ గతంలో ఎంతోమంది హీరోయిన్స్ చేసి ఉంటారు. కానీ ఇది నాకు కొత్త. నా తరహాలో పర్ ఫార్మ్ చేశాను. మీకు నచ్చుతుందనే ఆశిస్తున్నా.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144